జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 16 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 192 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చట్టబద్ధత లోపిస్తే ప్రక్రియ రద్దు

- బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు
- చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం
- కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక

న్యూఢిల్లీ,సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్

మిగతా1 2లో..

## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కీలక ఆదేశాలు

- పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు
- చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై విచారణ

న్యూఢిల్లీ,సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): వక్ఫ్ సవరణచట్టం-2025 లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్లపాటు- ఇస్లాంను అనుసరించిన వ్యక్తి

మిగతా 2లో..



### విద్యాసంస్థలు మేధో వికాసాన్ని, నైపుణ్యాలను తీర్చిదిద్దే

# దేవాలయాలు

- పరిశోధన, నూతన ఆవిష్కరణ లు, సేవా కార్యకలాపాలలో పురోగతి సాదిస్తున్న ఎం జీ యూనివర్సిటీ
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఎంజి యూనివర్సిటీలో ఘనంగా 4వ స్నాతకోత్సవాలు
- 22మందికి పిహెచ్ డి పట్టాలు, 57మందికి గోల్డ్ మెడల్స్ ప్రధానం



నల్లగొండ సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి ప్రతినిధి): విద్యా సంస్థలంటే కేవలం ఇటుకలు, నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం లో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాలుగవ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, అధ్యక్షత వహించారు. ముందుగా

మిగతా 12లో..

## సీఎం రేవంత్‌తో యూఎస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ

హైదరాబాద్, సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలి



యమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించండి

### కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి

మిగతా 12లో..

## పకడ్బందీగా వీధిదీపాల

# నిర్వహణ



- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడం పైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా

మిగతా 2లో..

## కొడంగల్‌లో సీఎం నివాసం ముట్టడికి యత్నం

వికారాబాద్, సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలు యత్నించారు. అయితే పోలీసులు అడ్డుకుని వీరిని అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు.. సీఎం నివాసం ముట్టడి కోసం కొడంగల్ వచ్చారు. స్థానిక బస్టాండ్‌లో నిరసన తెలిపారు. అనంతరం సుమారు 40 మంది సీఎం ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## నాలాల కబ్జా వల్లనే

# అకస్మాత్తు వరదలు

### కొట్టుకుపోయిన ఇద్దరికి 5లక్షల చొప్పునపరిహారం

### మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన

హైదరాబాద్,సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): భారీ వర్షం నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్‌సాగర్‌లో ఇద్దరు గల్లంతయ్యారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల కబ్జా వల్లే వరద సమయంలో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిర్మాణం కారణంగా నాలాల్లో వరద నీరు

మిగతా 2లో..

## పార్టీ మారిన పదిమందిపై

# వేటేయండి

- స్పీకర్‌ను కోరిన బీఆర్ఎస్ పార్టీ
- అదనపు కార్యదర్శికి ఆధారాలు అందజేత



హైదరాబాద్,సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు- బిఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు- ఆధారాలు అందించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు

మిగతా 2లో..

## అమీర్‌పేట, టోలీచౌక్ పాస్‌పోర్టు కేంద్రాల మార్పు

హైదరాబాద్, సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): నగరంలోని రెండు పాస్‌పోర్ట్ కార్యాలయాల అడ్రస్‌లు, వాటి పేర్లుమారాయి. అమీర్‌పేట, టోలీచౌకీ పాస్ పోర్టు కార్యాలయాలను మార్చారు. ఈ రెండు మంగళవారం నుంచి కొత్త కార్యాలయాల్లో పనిచేస్తాయని పాస్‌పోర్ట్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని రెండు

మిగతా 12లో..

## కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

హైదరాబాద్,సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్యే, దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో వీళ్లిద్దరి భేటీ- ప్రాధాన్యం సంతరించుకుంది. పీజేఆర్

మిగతా 12లో..

## విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరం

- ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో అలసత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి ఆగ్రహం
- ఫీజు రియంబర్స్‌మెంట్ బంద్‌కు బిజెపి మద్దతు
- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు
- ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటల

మంచిర్యాల,సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ-, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు- ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లను ఎన్ కౌంటర్ చేయడంపైనా

మిగతా 2లో..

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

### సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

హైదరాబాద్,సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి): ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో

మిగతా 12లో..



## చిత్ర నిర్మాణ అనుమతులు ఇక

# మరింత సులవు

### సింగిల్ విండో ద్వారా అనుమతులకు వెబ్‌సైట్

### చిత్రప్రముఖులతో దిల్‌రాజ్ సమీక్ష

హైదరాబాద్,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణల కు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్-షాప్ జరిగింది. బేగంపేట్ టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ సి. హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతిలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ

మిగతా 2లో..

# సంపాదకీయం

## పాలకులు అధికార దాహం వీడాలి !

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జిఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జిఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జిఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జిఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జిఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు, ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షన్లు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించుకోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృతంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది.అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫొటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగుపడలేదు. గతంలో విప్లవాలన్నీ పాలకులు అవినీతి, అక్రమాలు,నిరంకుశంపైనే వచ్చాయి. మనదవేశంలో రోజువారీ కేసులన్నీ రాజకీయాల కు సంబంధించినవిగానే ఉంటున్నాయి. వాటి చుట్టే కోర్టు తీర్పులు తీరుగుతు న్నాయి. అనేక కేసుల్లో న్యాయం దక్కడం లేదన్న ఆందోళన ప్రజల్లో ఉంది. ఇవన్నీ కూడా మననం చేయాలి. సమీక్షించాలి. అందువల్ల న్యాయ వ్యవస్థపైనా ఇక్కడి ప్రజలు విశ్వాసం కోల్పోకుండా భరోసా నింపాలి. కొంతకాలంగా శ్రీలంక, నేపాల్..బంగ్లాదేశ్ దేశాలలో చోటుచేసుకున్న ప్రజల ధర్మాగ్రహం నుంచి మన పాలకులు, రాజ్యాంగ వ్యవస్థల అధిపతులు నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం ఉన్నాయి. మన దేశం భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, భిన్న భాషల సమాహారం కనుక ఆ చిన్న దేశాలలో వలే తిరుగుబాట్లు చేయరని నమ్మరాదు. రైతుల ఉద్యమాన్ని తక్కువగా చూడరాదు. ఇందిరాగాంధీ వంటి శక్తిమంతమైన నేత కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పలేదు. ఎందుకంటే కేంద్ర రాష్ట్రాల్లో విపరీతమైన అవినీతి పెరిగింది. లంచగొండి తనం వేళ్లూనుకుపోయింది. ఏపనికీ లంచం లేనిదే ఫైలు కదలడం లేదు. రాజకీయ నేతలు విలాసాలకు అలవాటు పడ్డారు. అందుకే ప్రజలు పాలకులపై ప్రజలు విశ్వాసం కోల్పోతు న్నారు. ఆయా వ్యవస్థలపై ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటోంది.అధికారం లక్ష్యంగా సంక్షేమం పేరిట హద్దుమీరి ప్రజా ధనాన్ని పంచి పెట్టడంపై పన్ను చెల్లింపుదారులు ఆగ్రహంగా ఉన్నారు. ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను సోమరులుగా మార్చే పథకాలను ప్రవేశపెట్టే అధికారం రాజకీయ నాయకులకు లేదు. ప్రజాధనానికి కాపలా ఉండి కేర్‌టేకర్‌గా పనిచేయాల్సిన వారు విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. సామాన్యులకు న్యాయం ఎండమావిగా మారుతోంది. అధికార దుర్విని యోగం హద్దుమీరుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత అటు పాలకులు, ఇటు రాజ్యాంగ సంస్థల అధిపతులపై ఉంది. న్యాయాధికారులు, న్యాయమూర్తులు ఈ వాస్తవాన్ని గుర్తించి బాధితులకు సత్వర న్యాయం అందిస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతంది. అలాగే రాజకీయా నాయకులు తమ అతిని వదులుకుని ప్రజలకోసం, దేశం కోసం పనిచేయడం అలవాటు చేసుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం తప్పదు.

## పకడ్బందీగా వీధిదీపాల నిర్వహణ

మొదటిపేజీ తరువాయి..

మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

మొదటిపేజీ తరువాయి..

మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు. వారు అమాయకత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాల్లో పదిమంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం మాటలను ఏఐ ద్వారా ఏమైనా మార్ఫింగ్ చేశారా.. నా నియోజకవర్గంలో సమస్యలు ఉన్నాయంటే సీఎం మా ఇంటికి వచ్చారని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్‌పై నమ్మకం ఉంటే కేసీఆర్ ఫోటో, కేసీఆర్ కండువా ఉండాలి కదా..? అభివృద్ధి కోసం సీఎంను కలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్‌ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ 'నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం వెళ్తే సడెన్‌గా సీఎం కండువా కప్పారని చెప్పారు. మరి సంజయ్ పేపర్ ప్రకటనల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉన్నారు..? గాంధీ భవన్, కాంగ్రెస్ పార్టీ మీటింగ్స్ లో పాల్గొంటే అభివృద్ధి ఎట్లా అవుతుంది..? వ్యక్తిగత ప్రయోజనాల కోసం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. మేము తప్పుచేసి పార్టీ మారామని నియోజకవర్గ ప్రజల ముందు ఒప్పుకోవాలి. మేం పార్టీ మారలేదని కేసీఆర్ దగ్గర పిటిషన్ పెట్టు-కోండి. నోటీ-సులు వచ్చాక కేసీఆర్ దగ్గరకు రావాల్సిన పదిమంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి దగ్గరకు ఎందుకు వెళ్లారు..? ఎన్ని చేసినా పదిమంది ఎమ్మెల్యేలు తప్పించుకోలేరు. వాళ్లు దొరికిపోయిన దొంగలు. సీఎం రేవంత్ రెడ్డి మూటలతో దొరికి తప్పించుకున్నారు. మేం తప్పించుకోలేమా అని ఎమ్మెల్యేలు అనుకుంటు-న్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. పదిమంది ఎమ్మెల్యేలు ఇక్కడ తప్పించుకున్నా కోర్టు ముందు తప్పించుకోలేరు' అని అన్నారు. ఉప ఎన్నికలు రావడం ఖాయం. మీకు రాజకీయ భవిష్యత్ లేకుండా ప్రజలు చేయడం ఖాయం. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విదేశాల్లో ఉండటంతో వచ్చిన తర్వాత స్పీకర్‌కు ఆధారాలు సమర్పిస్తారు. కోర్టు ఇచ్చిన గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి. కోర్టు గడువు ఉన్నందున ఎక్కువ రోజులు సమయం లేదని, మూడు రోజుల్లో చెప్పాలని స్పీకర్ మమ్మల్ని కోరారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోటోలను మీడియా మార్ఫింగ్ చేసిందా...? బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారారు అని మీడియాలో వచ్చింది కదా..? ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసినా ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. పదిమంది ఎమ్మెల్యేలపై చర్యలు త్వరగా తీసుకోవాలని మేం కోరుతున్నాం' అని జగదీష్‌రెడ్డి అన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరం

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం యఅన్నారు. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం అని స్పష్టం చేశారు. జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోమని ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పాలంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చర్యల్లేకపోవడంవల్లే ఈ దుస్థితి తలెత్తిందని చెప్పారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు- కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు. ? కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.... ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. కాంగ్రెస్ నమ్మిన పాపానికి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ-, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీ-ల పేరుతో వేల కోట్లు- ఖర్చు చేస్తున్నరు కదా?... పేద విద్యార్థుల కోసం రూ.8 వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు-పోవాలి? ఏం చదువుకోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా? అని మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే? కాలేజీ యాజమాన్యాలకు ఆనాడే చెప్పిన. కాంగ్రెస్ టోకెన్ల పేరుతో మోసం చేస్తదే తప్ప మీ గోడు పట్టించుకోదని. ఆనాడు చర్చలకు వెళ్లి వాళ్ల మాటలు నమ్మి కాలేజీ యాజమాన్యాలు మోసపోయాయి. కాలేజీ యాజమన్యాల్లో కొందరు కాంగ్రెస్ తొత్తులు ఉన్నందునే వాళ్లకు ఈ దుస్థితి ఏర్పడింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. పేదోడు తెలంగాణలో బతకాలంటే భయమైతుంది. రోగమొస్తే కూడా పట్టించుకునే నాథుడే లేకపాయే... ఆరోగ్యశ్రీ పథకం కూడా మాదేనని జబ్బలు చర్చుకున్న కాంగ్రెసోళ్లు ఆరోగ్యశ్రీ బకాయిలు ఇవ్వకపోవడంతో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రానీయ్యడం లేదు. ఆరోగ్యశ్రీ పైసలియ్యనిదే ఆసుపత్రుల్లోకి అడుగు పెట్టనిచ్చేదే లేదని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులోళ్లు తెగేసి చెబుతున్నరు. పోనీ సర్కారు దవాఖానా-కై-నా పోదామంటే సూది లేకపాయే, మందు బిళ్లలు కూడా లేకపాయే. మరి ఏం చేయాలే.... పేదోడికి రోగమొస్తే చావాల్సిందేనా? ఇందుకోసమేనా? కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించింది? ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ స్పందించవు.

## చట్టబద్ధత లోపిస్తే ప్రక్రియ రద్దు

మొదటిపేజీ తరువాయి..

పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు- పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కీలక ఆదేశాలు


మొదటిపేజీ తరువాయి..

మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు- నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్(సవరణ)చట్టం-2025పై మొత్తంగా స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్‌లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ముస్లిమే ఉండటం మంచిదని పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి.

## చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులవు

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు- రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు- సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణా లో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్ రాజు అన్నారు. దీనితోపాటు-, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్ లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే



సంబంధిత పోలీసు కమిషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్ లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్-సైట్ రూపకల్పన కు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్ర ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

## నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు వరదలు

మొదటిపేజీ తరువాయి..

అడ్డుపడింది. అఫ్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్లు తొలగింపునకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ముగ్గురు గల్లంతయ్యారు.. ఇద్దరు మృతిచెందారు. అన్ని సమస్యల పరిష్కారానికీ హైడ్రా కృషిచేస్తుందని తెలిపారు. అఫ్జల్‌సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. గల్లంతైనవారి ఆచూకీ ఇంకా లభించలేదన్నారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయి.. వాటితో అందరికీ ప్రమాదమేనని హెచ్చరించారు. అఫ్జల్‌సాగర్ పరిధిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు- వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Vadalia Aravind Kumar S/o Gokul Das R/o Adilabad, Makadiya Mansukh Lal S/o Bhagwanji Bhai R/o Indervelly, Adilabad & Vamja Haresh Bhai S/o Vrajlal R/o Adilabad are the joint owners of Plot No. 15, in Sy. No. 161/A, situated at Village, G.P. & Mdl: Mavala, Adilabad, within the limits of Adilabad Municipality.

That, the original link document No. 962/1983 has been lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title. If any one finds the above document kindly handover to undersigned.

If no objection is received within 7 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived.

Dt: 13-09-2025

**Bipin Kumar Patel**
Advocate,
Adarsh Building,
N.H.No.44, Adilabad
**Cell: 9440005500**

# అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లాలో శ్రీ వైష్ణవ సంప్రదాయ పరులు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ జయంతి ,శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక దేవరకోట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో, అయ్యప్ప దేవాలయంలోని ఉపాలయమైన సత్యనారాయణ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి పుజలు నిర్వహించారు. దేవరకోట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకులు శిరిశినహల్ నవీన్ కుమార్ ఆచార్యులు ఉదయమే స్వామి వారికి అభిషేకం ,కృష్ణ అష్టోత్తర పూజ నివేదన హారతి , మంగళాశాసనం శాత్తుమరై నిర్వహించారు. అలాగే స్థానిక ఇంద్రానగర్ కాలనీలోని శ్రీ వైష్ణవ భాగవతోత్తములైన అయిన గోవిందుల శ్యామసుందరా చార్యుల తిరుమాళిగలో సంప్రదాయ బద్ధంగా శ్రీ జయంతి ,కన్నన్ తిరునక్షత్రోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు గోధూళీ సమయంలో కృష్ణ పెరుమాళ్ళ ఆరాధన గావించి కృష్ణ అష్టోత్తర పూజ అనంతరం శ్రీ కృష్ణాష్టకం, తిరుప్పల్లాండు, కన్నన్ శిరుత్తాంబు సేవాకాలం నిర్వహించి నివేధన, హారతి, మంగళాశాసనం శ్రీ కృష్ణ తనియ అయిన "సింహమాసే సితే పక్షే రోహిణ్యామష్టమీతిథౌ చరమార్ధ ప్రదాతారం కృష్ణమ్ వందే జగద్గురుం" తతో ఖిల జగత్పద్మ భోదాయా చ్యుతభానునా దేవకీ పూర్వసన్ధ్యాయా మావిర్భూతం మహాత్మనా వసుదేవసుతం దేవం కంసచాణూర మర్దనం దేవకీ పరమానందం కృష్ణమ్ వందే జగద్గురుం "అని అందరిచే విన్నపం చేపించారు. ఈ కార్యక్రమంలో పలు శ్రీ వైష్ణవ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నూతన పెన్షన్లను మంజూరు చేయాలి



బోథ్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) : నూతన పెన్షన్ల ను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బోథ్ మండల రెవెన్యూ అధికారి సుభాష్ చంద్ర కు వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అధికారంలోకి రాక ముందు సామాజిక చేయూత కింద పెన్షన్ దారులైన రాష్ట్రంలోని 45 లక్షల మంది వికలాంగులు బీడీ చేనేత గీతా కార్మికులకు పెన్షన్లను పెంచాలని పేర్కొన్నారు. అలాగే దాదాపుగా 12 లక్షల మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేయాల్సి ఉండగా మంజూరి చేయడం లేదు అని విమర్శించారు. ముఖ్యంగా వికలాంగులకు 6వేలు రూపాయలు నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు 15 వేల రూపాయలను ఇవ్వాలని చెప్పారు. బీడీ, నేత గీతా కార్మికులకు 4వేలు రూపాయలు పెంచి ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేశారు.గత రెండు నెలలుగా రాష్ట్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం జరుగుతున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెన్షన్లు పెంచుతామని ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు నడుస్తున్న రాష్ట్రంలోని 45 లక్షల మంది పెన్షన్ దారులను నూతన పెన్షన్ ఇయ్యాల్సిన ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ముఖ్యంగా 12 లక్షల మంది అర్హులను మోసం చేయడానికి పూనుకున్నది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేయని పెన్షన్లు పెంచి ఇవ్వని ఎడల పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాన్ని ఇంకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూడాల స్వామి జిల్లా నాయకులు కారం రవి, వికలాంగుల హక్కుల పోరాట సమితి మహబూబ్, దాసరి రమేష్ రాజేశ్వర్ భోగ శంకర ఏరుగట్ల రాజు హరీష్ రామచందర్లు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



జన్నారం,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున వికలాంగులు,వృద్ధులు,వితంతువులతో కలిసి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 6000కు పెంచాలని, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షనదారుల పెన్షన్లను 4 వేల రూపాయలకు పెంచాలని, పూర్తి కందరాల క్షీణత కలిగిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ నియోజకవర్గ అధ్యక్షురాలు కాలువ సుగుణ, కొండుకూరి ప్రశాంత్, కుడుకల రాజు, జంగం రవి, సుధాకర్, మోహన్,జమీర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ వెదురు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : ఈనెల 18వ తేదీన నిర్వహించే ప్రపంచ వెదురు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మేదరి సంఘం మండల అధ్యక్షుడు ఎమ్.ఆర్ నర్సింగరావు కోరారు. మండల కేంద్రంలోని మహేంద్ర సంఘ భవనంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన నిర్వహించే ప్రపంచ వెదురు దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని రామాలయం నుండి బస్ స్టాండ్ వరకు నిర్వహించే ర్యాలీ లో జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మేదర్లు తాము తయారు చేసిన వెదురు వస్తువులతో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం ఉపాధ్యక్షుడు చిలువేరి నరసయ్య, కార్యదర్శి కోడి జుట్టు రాజన్న, కోశాధికారి పిల్లి మల్లయ్య,సందే కృష్ణ, మధిర సతీష్, సుధీర్ కుమార్ ,పోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

- ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం
- జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి వెంటనే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడిన కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త నారి–స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీనత, బిపి, థైరాయిడ్, టిబి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్నఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలి



**ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో**

జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జన్నారం మండల ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ ఖేల్ కన్వీనర్ పందిరి మనీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం విద్యార్థుల మౌలిక సమస్యలను తీర్చకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తున్న ఇంకా విద్యాశాఖ మంత్రిని నియమించలేదు.వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, లేని పక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేసి ప్రభుత్వానికి గద్దె దించి మా మా బకాయిలను మేము సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ ఖేల్ కన్వీనర్ పందిరి మనీష్, కాలేజ్ ప్రెసిడెంట్ రిశ్వంత్, సెక్రెటరీ అంజేష్, ఉపాధ్యక్షులు దేవాన్ష్ మహేష్, అమన్, అభిలాష్,మండల ఏబీవీపీ నాయకులు వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం 3.5 కోట్లు కేటాయించాం

**అదనంగా స్టేషన్ అభివృద్ధికి అమృత్ భారత్ పథకం కింద 26 కోట్లు కేటాయించాము**
**మంచిర్యాలను మినీ ఎయిర్‌పోర్టులా తీర్చిదిద్దుతాము**
**రాబోయే దశాబ్దంలో తెలంగాణ రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం సుమారు 80 వేల కోట్లను వెచ్చించబోతోంది**
**కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
**మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ హాల్టింగ్ ప్రారంభం**
**పాల్గొన్న రాష్ట్ర మంత్రి వికె వెంకట స్వామి, పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీ కృష్ణలు**







మంచిర్యాల 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం 3.5 కోట్లు కేటాయించామని త్వరలో పనులు ప్రారంభిస్తామని, అదనంగా స్టేషన్ అభివృద్ధికి అమృత్ భారత్ పథకం కింద 26 కోట్లు కేటాయించామని, మంచిర్యాలను మినీ ఎయిర్‌పోర్టులా తీర్చిదిద్దు తామని, రాబోయే దశాబ్దంలో తెలంగాణ రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం సుమారు 80 వేల కోట్లను వెచ్చించబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. వందే భారత్ రైలు హాల్టింగ్ సౌకర్యాన్ని బండి సంజయ్ సోమవారం జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వికె వెంకట స్వామి, పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీ కృష్ణ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మోదీ పాలనలో రైల్వే రంగం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, గత 10 ఏళ్లలో రాష్ట్ర రైల్వే ప్రాజెక్టుల కోసం ఇప్పటికే 42 వేల కోట్లకు పైగా కేటాయించామని ఆయన అన్నారు. భారతీయ రైల్వే చరిత్రలో వందే భారత్ విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, వీటి ద్వారా ఇప్పటివరకు 3 కోట్ల మంది ప్రయాణీకులు ప్రయోజనం పొందారని, దేశవ్యాప్తంగా ప్రస్తుతం 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఒక్కో వందే భారత్ రైలు తయారీకి సుమారు 130 కోట్ల వరకు ఖర్చవుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో 5 వందే భారత్ రైళ్లు ప్రస్తుతం నడుస్తున్నాయని, త్వరలో మరో 2 రైళ్లు రాబోతున్నాయని, సికింద్రాబాద్–పూణె, హైదరాబాద్–నాందేడ్ రూట్లపై వందే భారత్ రైళ్లు నడపాలనే ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని, అమృత్ భారత్ పథకం కింద రైల్వే స్టేషన్లు మినీ ఎయిర్‌పోర్టుల్లా రూపుదిద్దుకుంటున్నాయని, చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్ ఎయిర్ పోర్ట్‌లా కనిపిస్తోందన్నారు. తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించేందుకు 2,751 కోట్లు కేటాయించామని, 2014కు ముందు రైల్వేల పరిస్థితి దారుణంగా ఉండేదని, అప్పట్లో రైల్వే స్టేషన్లలో కనీస సౌకర్యాలు కూడా లేకపోయే వని, టాయిలెట్లు దుర్వాసనతో ఉండేవని, ట్రాక్‌లు చెత్తతో నిండిపోయేవన్నారు . మోదీ నేతృత్వంలో రైల్వేల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని ,మంచిర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు . రాష్ట్రానికి కేంద్రం విస్తృత స్థాయిలో సహకరిస్తోందని , 2014లో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు రైల్వే బడ్జెట్ కింద కేవలం 258 కోట్లు మాత్రమే కేటాయిస్తే, ఈ ఏడాదే తాము 5,336 కోట్లను కేటాయించామని, ఇది 20 రెట్లు ఎక్కువగా తెలిపారు.రాజకీయ విభేదాలను పక్కనబెట్టి అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర నాయకులనను కోరారు . గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంపై ఆరోపణలు చేస్తూ నిధులను కోల్పోయిందని, ఇకపై రాష్ట్రం%--%కేంద్రం కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు . పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ,మంచిర్యాలలో వందే భారత్ హాల్టింగ్ తమ పోరాటం ఫలితమని, గత రెండు సంవత్సరాలుగా వందే భారత్ హాల్టింగ్ కోసం కృషి చేశామన్నారు . సింగరేణి ద్వారా పదివేల కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా, ఇక్కడి ప్రజలు రైల్వే కనెక్టివిటీ కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .మంచిర్యాలలో వందే భారత్ ట్రైన్ హాల్టింగ్ కోసం రెండేళ్లుగా ప్రయత్నాలు చేశానని, మా తాత కాకా వెంకటస్వామి, నాన్న వివేక్ వెంకటస్వామి రైళ్ల కోసం చేసిన కృషిని నసాగిస్తున్నానని తెలిపారు .మంచిర్యాల, పెద్దపల్లి రైల్వే సమస్యలపై పోరాటం చేశానని, రైల్వే కనెక్టివిటీ పెరిగితేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, వందే భారత్ హాల్టింగ్ కల్పించినందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, పెద్దపల్లి ఎంపీగా తాను ఉన్నప్పుడు 100 రోజుల్లో సికింద్రాబాద్–బెల్లంపల్లి ఇంటర్సిటీ ప్రారంభించానని, రామగుండం, కేతనపల్లిలో రెండు ఓవర్‌బ్రిడ్జిలు మంజూరు చేయింప్చానని, శబరిమల భక్తుల కోసం కేరళ ఎక్స్‌ప్రెస్‌కి హాల్టింగ్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని కేంద్రాన్ని కోరారు. రామగుండం ఫర్టిలైజర్స్‌ను 10 వేల కోట్లతో రీ ఓపెన్ చేయించి రాష్ట్ర రైతులకు యూరియా కొరతను తీర్చామని తెలిపారు . ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సొతుకు సుదర్శన్, సికింద్రాబాద్ దివిజనల్ రైల్వే మేనేజర్ డా.ఆర్.గోపాలక్రిష్ణన్, ఇతర రైల్వే అధికారులు, సిబ్బంది అలాగే బెల్లంపల్లి, మందమర్రి, చెన్నూర్ ప్రాంతాల నుంచి వచ్చిన, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు వీరి తో రైల్వే స్టేషన్ కిట కిట లాడింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతితులకు పట్టణం లో ఘన స్వగతం పలికారు పటాకులను పేల్చి రైల్వే స్టేషన్ వరకు కాన్వాయ లను తీసుకు వచ్చారు స్టేషన్ లోపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని కోన సాగించారు.

# దిలావర్పూర్‌లో ఇందిరమ్మిండ్లకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ



ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి) : ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన పేదింటి సొంత ఇల్లు కల నెరవేర్చడానికి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు లబ్ధిదారుడు మహిషా శ్రీనివాస్ ఇంటికి సంబంధించిన దానికి శంకుస్థాపన చేసి వీటితో పాటు గ్రామాల్లో నిర్మించే అన్ని ఇండ్ల నిర్మాణాలు భర్త గతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా మండల స్థాయి తాసిల్దార్ ఎంపీడీవో నాతో పాటు గృహ నిర్మాణ శాఖ అధికారులు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం రాజురా సత్యం అబ్బుబై నబీఖాన్ గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పాట్ అడ్మిషన్ పరిశీలించిన జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న





సారంగాపూర్, సెప్టెంబర్ 15, (ప్రజాజోతి) : జాం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 5వ తరగతిలో స్పాట్ అడ్మిషన్ గురించి దరఖాస్తులు స్వీకరించి దీనిలో భాగంగా అమ్మాయిల విభాగంలో ఎస్సీ 89, బిసి 128, ఎస్టి 5, ఓసి 1 మైనారిటీ దరఖాస్తులు చేసుకొన్నారు. అబ్బాయిల విభాగంలో ఎస్సీ 56, బిసి 53,ఎస్టి 9 దరఖాస్తులు రాగ కౌన్సిలింగ్ ప్రక్రియలో జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. కౌన్సిలింగ్ లో జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంతి, జాం కళాశాల ప్రిన్సిపల్ సంగీత, కడెం ప్రిన్సిపల్ శకుంతల, బైంసా ప్రిన్సిపల్ సుమలత పాటు సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# రాజీనామాలు చేసిన జాగృతి నాయకులు



జన్నారం,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : జాగృతి అధ్యక్షురాలు కవిత బిఆర్ఎస్ పార్టీపై మరియు హరీష్ రావు, సంతోష్ రావు లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆమెను పార్టీ నుండి బహిష్కరించడంతో, ముంబాయికి చెందిన జాగృతి నాయకులు మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామాలు చేశారు.జాగృతి ప్రాథమిక సభ్యత్వానిక్ కూడ రాజీనామా చేసినట్టుగా ప్రకటించారు.రాజీనామాలు చేసిన వారిలో నార్త్ ముంబాయి అధ్యక్షులు.. రవినాయక్, కన్వీనర్లు వంగాల కృష్ణ యాదవ్, కార్తీక్ పోతరాల, స్వామి నెల్లోరే, నారయణ కుంబీ, బాలరాజు, దాసరి రాజు, కోడిపుంజుల రమేష్, రాకేష్ కుంబీ, శంకర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

# జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన మండల వాసి




జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ సీనియర్ జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యాడు. నల్గొండ జిల్లాలో జరిగిన 12వ సీనియర్ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించాడు. తెలంగాణ యోగ అసోసియేషన్ ఇన్చార్జ్ కార్యదర్శి పెద్ద రెడ్డి, యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ జాల మనోహర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నాడు. అక్టోబర్ 9 నుండి 12 వరకు కర్ణాటక రాష్ట్రం మైసూర్ లో జరగబోయే జాతీయస్థాయి యోగ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం అందుకొని, సీనియర్ జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన వినోద్ కుమార్‌ను పలువురు అభినందించారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ..



జన్నారం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : జన్నారం మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్ ఆధ్వర్యంలో ఈ నెల 19,20,21 వ తేదీలలో ఓం కన్వెన్షన్ హల్ హైద్రాబాద్ నందు నిర్వహించే తెలంగాణ ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్లను సోమవారం రోజున మండల అధ్యక్షులు దుమల్ల ప్రశాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మక పూర్తిగా మారిందని, ఇటువంటి ఎక్స్‌పోలో కొత్త పరికరాలు, కెమెరాలు, లెన్స్, డ్రోన్స్,ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ సిస్టమ్,ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్, స్టూడియో మోడల్స్ ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఫోటోగ్రాఫర్స్ ఈ ఎక్స్ పో లో పాల్గొని తమ యొక్క నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఉపారపు శేఖర్, ఉపాధ్యక్షులు గుగ్లవత్ వసంత్, పోతూ వేణుగోపాల్, భీమేష్, రవి, శ్రీనివాస్, శేఖర్, కస్తూరి సాయి,మహేష్, స్వామి, పవన్ చారి, వినోద్, మారుతి, సాయి మరియు ఫోటో మరియు వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు..

# ప్రజావాణికి 69 ఫిర్యాదులు






**గద్వాల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



**దేవరకద్ర సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో సోమవారము స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి భారతి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్నదానము మహా గొప్పదని దానిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడము ఆనవాయితీగా వస్తున్నది అని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

– జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగులకు, చేయూత

## పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి

– పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి
– పెన్షన్ దారులతో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి




**దేవరకద్ర సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ వి హెచ్ పి ఎస్ ఆలంపల్లి నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద విహెచ్ పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి నరేందర్ మాట్లాడడం జరిగింది.వికలాంగులకు మరియు వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,చేనేత కార్మికులకు,బీడీ,గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000,/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు.పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ ఈ రోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వి హెచ్ పి ఎస్ ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ దేవరకద్ర తహశీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరిగింది.తదనంతరం తహశీల్దార్ దీపికకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము.పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తహశీల్దార్ దీపికకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో అలంపల్లి నరేందర్ వి హెచ్ పి ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పారిజాత వి హెచ్ పి ఎస్ మండల ఇంచార్జి వెంకటేష్ వి చ్ పిఎస్ మండల అధ్యక్షులు శ్రీ లక్ష్మీ వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకురాలు రజిత వి హెచ్ పి ఎస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ముట్టడి వద్దు సమస్యలింటా రండి: మంత్రి వాకిటి శ్రీహరి

– మీ సమస్యలపై క్యాబినెట్‌లో చర్చిస్తా మంత్రి వాకిటి శ్రీహరి హామీ





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ప్రచారం కోసం మంత్రి ఇంటిని ముట్టడిస్తే ఒరిగేదేమీ లేదని కూర్చొని మాట్లాడుకుందాం రండి అని మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి ముట్టడికి వచ్చిన అంగన్వాడీ టీచర్లను మంత్రి వాకిటి శ్రీహరి సాదరంగా ఆహ్వానించి సమస్యలు విని క్యాబినెట్లో చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ౦రాష్ట్రవ్యాప్తంగా సమస్యలపై మంత్రులఇళ్లను ముట్ట డించాలన్న పిలుపు మేరకు సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటరామరెడ్డి పుంజునురు ఆంజనేయులు,గోవిందరాజు అంగన్వాడి జిల్లా ప్రాజెక్టు నాయకుల ఆధ్వర్యంలో దాదాపు 500 మంది అంగన్వాడి టీచర్లతో మఖ్తల్ పట్టణలోని ప్రభుత్వ అతిథి గృహం నుండి ర్యాలీగా మంత్రి ఇంటిని ముట్ట డించడానికి వచ్చిన సిఐటియు నాయకులను అంగన్వాడీ టీచర్లను మంత్రి వాకిటి శ్రీహరి నాయకు కాంపౌండ్ ఆవరణలోకి ఆహ్వానించారు. వారి సమస్యలను కూర్చొని చర్చించారు.1975 సంవత్సరంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం నెలకొల్పిన అంగన్వాడి సెంటర్ల పనితనం మెరుగ్గా ఉన్నందుకు ఇప్పటి కొనసాగుతున్నాయని మీ సమస్యలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంగన్వాడి టీచర్ల ఆర్థిక పరిస్థితిని పరిశీలించి ఇందిరమ్మ ఇళ్లు ఆసరా పింఛన్లు.గృహ ఉచిత కరెంటు అమలు చేస్తు న్నామని అంగన్వాడి సెంటర్లకు సన్న బియ్యంసరఫరా చేస్తున్నామని ప్రస్తుతం మీరు చెప్పినసమస్యలన్నిటిని క్యాబినెట్ సమావేశంలో చర్చించి అమలు అయ్యేలా ప్రయత్నిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. అనంతరం సిఐటి జిల్లా అధ్యక్షుడు వెంకట రామారెడ్డి అంగన్వాడి మండలాల ప్రాజెక్టు అధ్యక్షులు15 అంశా లతో కూడిన వినతిపత్రాలను మంత్రికి అందజేశారు. అంగన్వాడి టీచర్లుప్రీ ప్రైమరీ, పి.ఎం. శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి. విద్యాబోధనా బాధ్యత అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఇవ్వాలి. అదనపు వేతనం చెల్లించాలి.ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలి. ఒకే ఆన్లైన్ యాప్ ఉండే విధంగా వెంటనే నిర్ణయం చేయాలి. 5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18,వేల వేతనం,పి.ఎఫ్ సౌకర్యం అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం 24రోజుల సమ్మె వేతనాలు వెంటనే చెల్లించాలి.ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం వెంటనే జి.ఓ.నెం.8ని సవరించాలని. పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2024 జూలై 1 నుండి చెల్లించాలి.మూడునెలల పి.ఆర్.సి.మినీ టీచర్స్కు 11 నెలల ఎరియర్స్, రిటైర్మెంట్ అయిన వాళ్ళకు 10 నెలల సిబిఇబకాయిలు వెంటనే చెల్లించాలి ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి సీనియార్టీని బట్టి ఇంక్రిమెంట్ నిర్ణయించాలి.ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం కారుణ్య నియామకాలు త్వరగా నిర్ణయించా లి.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉ ద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలి.రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి షరతుల్లేకుండా అసరా పెన్షన్ ఇవ్వాలి మట్టి ఖర్చులు జి.ఓ.నెం 11ను సవరించాలని టీచర్లతో సమానంగా హెల్పర్లకు రూ.20 వేలు చెల్లించాలి 2017 నుండి టిఎ, డిఎ,ఇంక్రిమెంట్, ఇన్చార్జ్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని.బిఎల్ఓ డ్యూటీలు రద్దుచేయాలి అదనపు పనులు చేయించకూడదు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి వాకిటి శ్రీహరి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా చర్చిస్తామని మంత్రి అంగన్వాడి టీచర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, సిఐటియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్ పో పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి

– సృజనాత్మకతకు, టెక్నాలజీకి కలయికగా ఈ రంగం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతోంది: మంత్రి వాకిటి శ్రీహరి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ఫోటో, వీడియో రంగానికి సంబంధించిన అతిపెద్ద ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం మఖ్తల్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిడి శ్రీహరి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈనెల 19, 20,21 తేదీలలో హైదరాబాద్ నార్సింగిలో నిర్వహించనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ను మఖ్తల్ ఫోటో %ఽ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం ఆధునిక టెక్నాలజీతో ముందుకు సాగుతోంది. సృజనాత్మకతకు,టెక్నాలజీకి కలయికగా ఈ రంగం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతోంది. ఫోటోగ్రాఫర్లకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజ్,గౌరవ అధ్యక్షులు పాపిరెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రాజు, కార్యదర్శులు, గోవిందు, నరసింహ, సతీష్, మహమ్మద్, అస్నుద్దీన్, శంకర్, తిరుపతి, బి.అంబదాస్, తిరుపతి వెంకటేష్, తిరుమలేష్, మహబూబ్, అశోక్, కృష్ణయ్య తదితర ఫోటో%ఽ% వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

### సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి

## శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వసిత రైతులకు ప్రభుత్వం పరిహారం పద్నాలుగు లక్షల నుండి ఇరవై లక్షలకు పెంచి నష్టపరిహారం చెల్లించేందుకు ఆమోదం తెలపడంతో అందుకు కృతజ్ఞతబావంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో 167 జాతీయ రహదారిపై తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ,ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతోందని జీవో 14 ప్రకారం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో ఒక లక్ష ఇరవై ఐదు వేల ఎకరాలకు సాగు నీరు,త్రాగు నీరు అందించే దృఢ సంకల్పంతో నాలుగు వేల మూడు వందల యాభై కోట్లతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని,భూములు కోల్పోతున్న భూనిర్వాసితులు,రైతుల శ్రేయస్సు కోసం నష్టపరిహారాన్ని ఇరవై లక్షలకు పెంచిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజావాణి

నేటి ప్రజావాణికి 91 ఫిర్యాదులు,
నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారానికి.. ప్రజావాణి నిర్వహించడం జరుగుతోందని తద్వారా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణం పరిష్కరించాల్సిందిగా అధికారులు ని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, తో కలిసి కలెక్టర్ దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిపై ప్రజలు నమ్మకంతో ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసలతో వస్తారని గుర్తుచేశారు. వారి సమస్యలు విన్న వెంటనే సంబంధిత శాఖాధికారులు స్పందించి పరిష్కారం చూపేలా సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలకు సంబంధించిన 91 అర్జీలు స్వీకరించబడ్డాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయి సమస్యలను సంబంధిత మండల అధికారులకు బదిలీ చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు, సెక్షన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నూతన చర్చి ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహాయం అందజేసిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 15:** నూతన చర్చి ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహాయం అందించిన బాసు హనుమంతు నాయుడు సోమవారం బిజ్వారం గ్రామ సంఘుస్తులు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ని తన స్వగృహమందు గద్వాల లో మర్యాదపూర్వకంగా కలిసిన మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలోని నూతన యం.బి.ఒలీవ చర్చి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్నం అని తెలుపగ వెంటనే స్పందించి తన వంతు సహాయంగా 20,000 రూపాయలను అందజేయడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన హనుమంతు నాయుడు కి బిజ్వారం గ్రామ సంఘుస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### విశ్వకర్మ జయంతిని విజయవంతం చేయండి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయం నందు శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్నట్లు వనపర్తి పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు గన్నోజు మోహన చారి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం అంగరంగ వైభవంగా బ్రహ్మంగారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఉదయము 10 గంటలకు విశ్వకర్మ అభిషేకము 11 గంటలకు పూజలు హోమము పూర్ణాహుతి మధ్యాహ్నము తీర్థ ప్రసాద, అన్నప్రసాద వితరణ, సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు శ్రీ వీరాట్ విశ్వకర్మ భగవాను ఊరేగింపు జరుగునని, పట్టణభక్తులందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

### 108 అంబులెన్స్‌లో

## మహిళ ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం..



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి)** నిండు గర్భిణీ 108 అంబులెన్స్ లో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం బోయ గుడిసెలు గ్రామానికి చెందిన బోయ భీమమ్మకు సోమవారం అర్ధరాత్రి 1:15 నిమిషాలకు పురిటి నొప్పులు అధికం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే వాహనంతో అక్కడికి చేరుకొని ఆసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికమవడంతో మార్గ మధ్యలో నంచర్ల గేటు సమీపంలో వాహనాన్ని నిలిపి కాన్పు చేయగా 108 వాహనంలోనే పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డను దగ్గరలోని గండీడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటి జానమ్మ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి సులువుగా కాన్పు చేసిన జానమ్మ, పైలట్ అక్బర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి, బిఆర్ఎస్ ధోస్తి మూలంగానే రైతులకు యూరియా కొరత..

- రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకులు మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు



**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సారధ్యంలో ఈ ప్రాంత రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ రైతులకు కావలసిన ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ పనిముట్లు, సాగునీరు అనేక రకాలుగా సంక్షేమ పథకాలు రైతులకు అందించే విధంగా శాసనసభ్యులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు కావాలని రైతులను రెచ్చగొడుతున్నారని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మన మండలానికి రావాల్సిన ఎరువులు ఎక్కువగనే వచ్చాయని చుట్టుపక్క మండలాకు చెందిన రైతులు మన దగ్గరకు రావడం వల్ల మన రైతులకు కొంత ఇబ్బంది పడుతున్నా మాట వాస్తవమని అన్నరు. మన రాష్ట్రానికీ రావలసిన యూరియా, ఇతర ఎరువులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వటం లేదని, కేంద్రం మెడలు వంచి మనకు రావాల్సిన ఎరువులు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్లో ధర్నాలు చేసి నరేంద్ర మోడీని నిలదీశారని తెలిపారు. మనందరి క్షేమాలు కోరే ప్రజా ప్రభుత్వానికి మనందరం అండగా నిలబడి ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేఆర్ నాగరాజు నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంత రైతులు, ఈ ప్రాంత పేద బడుగు బలహీన వర్గాలను ఏమాత్రం పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వచ్చే విధంగా మేము పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు మాటలు నమ్మి రైతులు, రైతు కూలీలు, రైతు సంఘం నాయకులు, కౌలు రైతులు మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కుసం రాంచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, సీనియర్ నాయకులు సునీల్ రావు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్దన్, ఉపాధ్యక్షుడు చనమాల నరసయ్య, బీసీ సెల్ నాయకులు కంటెం సుధాకర్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్, సురేందర్రావు, అజయ్ రావు, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు నరెడ్ల సంతోష్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ వంగ సాయికృష్ణ యాదవ్, పోకల శంకర్, బొట్ల వెంకన్న, జంగా సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారకే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- మండలంలోని స్వయం సహాయక సంఘాలకు 4 కోట్ల 96 లక్షల బ్యాంకు లింకేజీ, యూనిట్స్ పంపిణీ
- మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.





**రాయపర్తి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాల మహిళలకు సోమవారం రుణాల పంపిణీ వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 4 కోట్లు 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు, మదర్ యూనిట్స్‌కు పంపిణీ మహిళా శక్తికే సమాజ అభివృద్ధికి పునాది అని, గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మండల సమాఖ్య భవనంలో నిర్వహించిన ప్రజా ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు 4 కోట్లు 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు మరియు మదర్ యూనిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు మహిళల ఆర్థిక సుస్థిరతకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు, ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది, సమాజం అభివృద్ధి చెందుతుంది. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండేలా నేను కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లబ్ధిదారులు రుణాలు, మదర్ యూనిట్స్ అందుకున్న తర్వాత ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సాధికారతకు మరింత బలమిచ్చే ప్రయత్నం జరిగింది. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ముందుకు సాగేందుకు ఇది మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## గుడుంబా స్వాధీనం.. నలుగురు బైండోవర్

- వర్ధన్నపేట ఎక్సైజ్ ఎస్ ఐ సరిత



**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ, అన్నారం, పర్వతగిరికి చెందిన గుడుంబా విక్రయదారులను తహసిల్దార్ వెంకటస్వామి ముందు సోమవారం బైండోవర్ చేసినట్టు వర్ధన్నపేట ఎక్సైజ్ ఎస్సై సరిత తెలిపారు. అన్నారంకు చెందిన మౌర్య హనుమంతు, పిట్టల రామక్క, చింత నెక్కొండకు చెందిన బొచ్చు లచ్చమ్మ, పర్వతగిరికి చెందిన పుల్లూరు కుమారస్వామి వద్ద నుంచి 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని వారిని బైండోవర్ చేసినట్లు ఆమె తెలిపారు.

# కడియం శ్రీహరిపై దాస్యం వినయ్ భాస్కర్ ఫైర్

- తాటికొండ రాజయ్య పోలీసులు హౌస్ అరెస్ట్ పరామర్శించేందుకు వినయ్
- నీతి వాక్యాలు వల్లించే కడియం అవినీతి చక్రవర్తి – కారు గుర్తుపై గెలిచి పార్టీ మారడం విలువలేని రాజకీయం
- బూటకపు ఎన్‌కౌంటర్లతో నరరూప రాక్షసుడిగా నిలిచారు – సిగ్గు శరం ఉంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్.
- రాజయ్య పాదయాత్రకు వస్తున్న ఆదరణ భరించలేని కాంగ్రెస్ ప్రభుత్వం
- రాబోయే ఎన్నికల్లో స్టేషన్‌ఘన్పూర్ గడ్డపై గులాబీ జెండా ఎగురుతుంది.





**హన్మకొండ 15 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేత, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్టేషన్‌ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే, తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య పోలీసులు హౌస్ అరెస్ట్ చేసిననేపథ్యంలో ఆయనను పరామర్శించేందుకు వినయ్ భాస్కర్ సోమవారం హనుమకొండలోని రాజయ్య ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన కారు గుర్తుపై గెలిచి పార్టీ మారడం విలువలేని రాజకీయమని కడియం శ్రీహరిపై విరుచుకుపడ్డారు. సిగ్గు శరం ఉంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. నీతి వాక్యాలు వల్లించే కడియం వాస్తవానికి అవినీతి చక్రవర్తి అని విమర్శించారు. కేసీఆర్ తన కుమారుడికి ఇచ్చిన అవకాశాలకు కృత్ఞత లేకుండా బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నా మాట్లాడే తీరు ఊసరవెల్లిని మించిపోతుందని వ్యాఖ్యానించారు. ఆయన గతంలో చేసిన బూటకపు ఎన్‌కౌంటర్లతో నరరూప రాక్షసుడిగా నిలిచారని దుయ్యబట్టారు. అలాగే, రాజయ్య పాదయాత్రకు వస్తున్న ఆదరణ భరించలేక కాంగ్రెస్ ప్రభుత్వం హౌస్ అరెస్ట్ చేయించిందని ఆయన విమర్శించారు. స్టేషన్‌ఘన్పూర్ ప్రజలకు బీఆర్ఎస్ అన్నివేళలా అండగా నిలిచి అభివృద్ధికి వేల కోట్ల నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.రాబోయే ఉప ఎన్నికల్లో స్టేషన్‌ఘన్పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని వినయ్ భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన ప్రజా వ్యతిరేకమని, నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

## పెన్షన్ల అమలులో నిర్లక్ష్యం వద్దు

- చాతనైతే అమలు చేయి లేదంటే రాజీనామా చెయ్
- పెంచిన పెన్షన్లు మంజూరు చేసేదాకా పోరాటం కొనసాగిస్తాం
- ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, నేత గీతా కార్మికులు తదితర పెన్షన్దారులు తమ హక్కుల కోసం గలం ఎత్తారు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం భారీ ఎత్తున ధర్నా చేపట్టి పెన్షన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ, కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరగగా పెద్ద ఎత్తున వికలాంగులు వృద్ధులు వితంతువులు నినాదాలతో కార్యాలయ ప్రాంగణాన్ని మార్మోగించారు ఈ సందర్భంగా అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ. వికలాంగులకు రూ?6000 వేల పెన్షన్ వృద్ధులు వితంతువులు నేత గీతా కార్మికులు మరియు ఇతరులకు రూ?4000 వేల పెన్షన్ పూర్తిస్థాయి కండరాల క్షిణత గల వారికి రూ?15 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రజలతో మోసం చేసినట్లే అని అన్నారు పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్ల మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రజల హక్కులను కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం అని పేర్కొన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి పెన్షన్లను అమలు చేయకపోతే నిరసనలు తీవ్ర రూపం దాల్చుతాయి అని హెచ్చరించారు. అనంతరం ఆందోళనకారులు తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

పెన్షన్ల సమస్యపై త్వరలోనే పెద్ద ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు ప్రభుత్వం హామీలు గాలికొదిలేస్తే హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో విహెచ్ పి ఎస్ జిల్లా నాయకులు మారుపాక రవీందర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల ఇన్చార్జి నార్ల గిరి శ్రీనివాస్, తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్, ఎం ఎస్ పి మండల నాయకులు అంబాల సంపత్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు గొల్లమందల చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిలుగుల అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆరేపల్లి ప్రశాంత్, దామెర అధ్యక్షులు గంగారపు రాజు మాదిగ, మైస మధుకర్ మాదిగ, పవన్ మాదిగ, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి




ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి అని ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ పేర్కొన్నారు.సోమవారం ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పరకాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో మంద నరేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీఅంబర్స్మెంట్, స్కాలర్షిప్పను విడుదల చేయాకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లతో గెలిచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో అధికారంలోకి రావడం జరిగిందని, అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకుండ విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటం ఆడటం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి అయ్యాక పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని కనీసం విద్యాశాఖ కి మంత్రినీ నియమించకపోవడం సిగ్గుచేటని, విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థులకు ఫీజురియాంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను ప్రభుత్వం ఇవ్వకపోతే ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులకు ప్రైవేట్ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపాల్సిన పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని మంద నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్, నాయకులు వేణు, కార్తీక్, రాహుల్, కిరణ్, సాయి, వరుణ్, లక్ష్మణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఇంజనీర్స్ డే



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** సోమవారం రోజున వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే, ఇంజనీర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఈవీ శ్రీనివాస్ రావు, గౌరవ అతిథిగా నిట్ ప్రొఫెసర్ పీవీ రావు, ముఖ్య అతిథిగా సాంకేతిక విద్యాశాఖ రిటైర్డ్ ఆర్జేడీ పల్లేరు ఎల్లయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశ్యించి వారు మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ అభివృద్ధికి కారకులు అని అన్నారు. గివ్ బ్యాక్ టూ సొసైటీ మాదిరిగా కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు కళాశాల అభివృద్ధిలో, భవిష్యత్ విద్యార్థులకు మార్గదర్శకత్వం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ సంధర్భంగా నిట్ ప్రొఫెసర్ పీవీ రావు కళాశాల సివిల్ బ్రాంచ్ మెరిట్ విద్యార్థికి రూ. 5,000/- నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఈవీ శ్రీనివాస్ రావు వారి తండ్రి ఇ.వి. రమణా రావు పేరిట కళాశాల టాపర్ కి రూ. 5,000/- నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ ప్రోత్సాహక నగదు బహుమతిని ఇకముందు ప్రతీఏటా మెరిట్ విద్యార్థులకు అందజేస్తామని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను, మెరిట్ విద్యార్థులకు మెడల్స్ ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల భోధనా, భోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులు కార్యక్రమ అతిధులను పూలమొక్క, శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాఖాధిపతులు గుగులోత్ మోతీలాల్, ఎస్.రవీందర్, డా. .శ్రీనాథ్, యం. శ్రీనివాస్, డా. వై.సుధ, బి.ఎల్లస్వామి మరియు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, ఓఎస్ఏ ప్రతినిధులు ఉమేందర్, సతీష్ రెడ్డి, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, డీఈ రవిందర్, ఏఈ మహేందర్, ఏఈ అజీజ్ ఖాన్, భిక్షపతి, దొడ్డిపల్లి కుమార్, పూర్ణచందర్, ఎగ్గిడి వేణు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటపల్లి వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గం రద్దు

సొసైటీకి పర్సన్ ఇంచార్జిగా శ్రీకాంత్ రెడ్డి



**పర్వతగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం చౌటపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. జిల్లా డీసీవో కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్గా పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డిని సొసైటీకి పర్సన్ ఇంచార్జిగా నియమించి నట్లు డిసిఒ నీరజ ఆర్డర్లో తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంఘాల పాలకవర్గం ఆగస్టు 14తో పదవి కాలం పూర్తవడంతో ప్రభుత్వం మరో ఆరు నెలలు పాటు పదవికాలం పొడిగించింది. ఈ నేపథ్యంలో సొసైటీలో అవినీతి జరిగిందని గతంలో ఆడిటర్లు నివేదికలు ఇవ్వడం తో సొసైటీ పాలకవర్గాన్ని రద్దు చేసినట్లు ప్రకటించారు.

## ఎంఏ తెలుగు ప్రవేశాలకు ఈ నెల 19, 20న స్పాట్ అడ్మిషన్లు

- విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న

**హన్మకొండ 15 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ హంటర్ రోడ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో 2025-2026 విద్యా సంవత్సరానికి ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు ప్రవేశాల కోసం ఈ నెల 19, 20 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని తెలుగు భాషా, సాహిత్య అభ్యాసంపై ఆసక్తి కలిగిన విద్యార్థులు తప్పక వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 99891 39136, 99894 17299 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పీఠాధిపతి తెలుపగలరు.

## మల్లేశం స్మారకా ర్థం విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు బహుకరణ




**పరకాల, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ స్వర్గీయ కోడూరి. మల్లేశం ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం పరకాల పట్టణం ఒకటో వార్డులోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్థానిక మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ చేతుల మీదుగా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొచ్చు భాస్కర్, పాఠశాల హెడ్మాస్టర్ చక్రవర్తుల మధు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, స్వామి, సరళ, కల్పన, పద్మ, ధనలక్ష్మి, సంధ్య, శారద గారు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు




**పరకాల, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి చందుపట్ల రాజేందర్ రెడ్డి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, బిజెపి నాయకులు గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్ , ఆర్ పి జయంత్ లాల్ , కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, మార్త రాజభద్రయ్య, ఎర్ర రామన్న , బాసాని సోమరాజు, కుక్కల విజయ్, వేనిశెట్టి శారద, ఆకుల రాంబాబు, మిడిదొడ్డి నరేష్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి



**పరకాల, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :** ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంజనీర్స్ డే సందర్భంగా మండలంలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ ఏఈ నోముల శ్రీలత, హౌసింగ్ ఏఈ పోకల ఆకాంక్ష లను మండల పరిషత్ అబివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యంపీడీఓ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అంటే కేవలం చదువు మాత్రమే కాదని దేశ అభివృద్ధికి ఒక దిశ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిచర్లలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం, యాంటీ డ్రగ్ అవేర్నెస్ ర్యాలీ

- వరంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శ్యామ్ సుందర్ అవగాహన కల్పించారు




**హన్మకొండ 15 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల గ్రామంలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హన్మకొండ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడో రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఉదయం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమైన యాంటీ డ్రగ్ అవేర్నెస్ ర్యాలీతో వాలంటీర్లు ప్రజల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాసంలో ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, వరంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా ద్వారా చిన్నారులను బాల కార్మికులుగా, భిక్షగాళ్లుగా ఉపయోగిస్తున్నారని, యువతులను మాయమాటలతో లేదా బలవంతంగా వ్యభిచారానికి, లైంగిక బానిసత్వానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఎదుర్కోవడంలో చట్టాలు, పోలీస్ విభాగం, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కీలకపాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఆపదలో ఉన్నవారు తక్షణం టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు,ఎస్ఐ యం.సుధాకర్, ఉమెన్ ఏఎస్ఐ యం. భాగ్యలక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ జి.రామారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఫలించిన జ్ఞాన సుందర్ ప్రయత్నం...

**ఎట్టకేలకు ప్రారంభమైన రోడ్డు మరమత్తు పనులు**

**ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన జ్ఞాన సుందర్, ప్రజలు**

**తుంగతుర్తిలో సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు ఏర్పాటు చేయాలి**

తుంగతుర్తి, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలోని మద్దిరాలకు వెళ్లే ప్రధాన రహదారి బస్టాండ్ ఎదురుగా ఉన్న రోడ్డు గుంతలు ఏర్పడి భారీ వర్షాలకు నీటితో నిండిపోయి వాహనదారులకు, ప్రయాణికులకు నరకం చూపించింది. ఈ సమస్యపై టీ పీసీసీ అధికార ప్రతినిధి, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఎప్పటికప్పుడు సమస్యను ముఖ్యమంత్రి, మంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన అధికారులు పనులు చేపట్టడంతో ఎట్టకేలకు రోడ్డు మరమ్మత్తులకు మోక్షం లభించింది. అంబేద్కర్ విగ్రహం నుండి కోర్టు వరకు 9 వందల మీటర్లు సుమారు 4 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం హర్షం వ్యక్తం చేస్తూ జ్ఞాన సుందర్ మాట్లాడారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రోడ్డులను మరమ్మత్తు చేయడమే కాకుండా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అద్వానంగా ఉన్నాయని వాటిని కూడా ముఖ్యమంత్రి, మంత్రి ఎమ్మెల్యే స్పందించి మరమ్మత్తులు చేయాలని కోరారు. అదేవిధంగా తుంగతుర్తి లో ఉన్న జూనియర్ సివిల్ కోర్టుకు కేసుల భారం ఎక్కువ



అవుతుండడంతో సూర్యాపేట కోర్టుకు వెళ్లవలసిన దుస్థితి ఏర్పడిందని వాటిని అధిగమించడానికి వెంటనే సబ్ కోర్టు మరియు అడిషనల్ కోర్టు ఏర్పాటు చేస్తూ కోర్టు భవన నిర్మాణానికి టెండర్ నోటీస్ కు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు భాష బోయిన వేణు రాజ్, మల్లెపాక రవికుమార్, సైదులు, వంగాల నాగరాజు, జవాది సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద పోయిన అజయ్, శ్రీకాంత్ నాయుడు, బత్తుల జలంధర్, బొంకూరి నాగయ్య, కోట రామస్వామి, దేవేందర్, రమేష్, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే గొప్ప పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

**సిపిఎం మండల శాఖ కార్యదర్శి నందిగామ సైదులు**

మునగాల, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం, నిబద్ధత, త్యాగనిరతి ప్రజలందరికీ స్ఫూర్తినిస్తుందని సిపిఎం మండల శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అన్నారు. సోమవారం




మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ పోటు పుల్లయ్యను శాలువాతో సత్కరించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబుల నిరంకుశ పాలన, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దేశ చరిత్రలోనే గొప్ప పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ రావుల పెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, పార్టీ సభ్యులు, ములకలపల్లి సైదులు, ములకలపల్లి నాగరాజు, వట్టెపు చిన్న సైదులు, మామిడి గురుమూర్తి, పేర బోయిన నాగలింగం, రావులపెంట కోటయ్య, లింగయ్య, శ్రీను, రావులపెంట సంధ్య, రాంబాయి, నాగమ్మ, రాజమ్మ, ముంత బిక్షం, గడ్డం చంద్రయ్య, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## అణచివేత నుండి పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటం

**ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**

**వెంపటిలో దాయం రాజిరెడ్డికి జోహార్లు అర్పించిన సిపిఐ నాయకులు**

తుంగతుర్తి, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): హింస, వెట్టి చాకిరి, అణచివేత నుండి పుట్టిన చైతన్యమే తెలంగాణ సాయుధ పోరాటం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్లంల యాదగిరి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా



సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలోని రైతాంగ సాయుధ పోరాట యోధుడు దాయం రాజిరెడ్డి స్మారక విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఐ నేతలు రాజిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ...రైతాంగ సాయుధ పోరాటంలో రాజిరెడ్డి పాత్ర గొప్పదన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించి పోరాటం కొనసాగించారన్నారు. రజాకార్ల అరాచకాలతో చితికిపోయిన బతుకులన్నీ కమ్యూనిస్టు నాయకుల పిలుపుతో బంధూకులు పట్టి ముందుకు కదిలారాన్నారు. పలుగు, పారా, కారం, రోకలి బరిసె లు ఇలా ఏది దొరికితే అది పట్టుకొని ఆడ, మగ అనే తేడా లేకుండా అంతా సాయుధు లై పోరాటాలు చేశారన్నారు. నిజాం పోలీసులకు రాజాకారులకు కమ్యూనిస్టులు, ఉద్యమకారులు చమటలు పట్టించారని తెలిపారు. రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాజిరెడ్డి మనుమరాలు ఝాన్సీ రాజిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారం సిపిఐ మండల కార్యదర్శి పున్నయ్య, ఫయాజ్, కోట రామస్వామి, మాజీ సర్పంచ్ తునికి సాయిలు, ఎనగందుల మల్లేష్ నేత, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సాధనలో మున్నూరు కాపులు కీలకం

తుంగతుర్తి, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి): భవిష్యత్తులో బహుజన రాజ్యాధికార సాధనలో మున్నూరు కాపులు కీలకం కానున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ స్పష్టం చేశారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర



కార్యదర్శి గాజుల మహేందర్ పటేల్ కుమారునికి ఆపరేషన్ కావడంతో నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న అతనిని పరామర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపులు ఐక్యతతో పాటు సంఘటితమై బహుజనులను కలుపుకొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని అన్నారు. మున్నూరు కాపు కుల గణన లో మున్నూరు కాపుల శాతం తగ్గింది ఆంటూ దానిని సవరించడానికి మేమెంతో.. మాకంతా..అనే పద్దతిలో కుల సంఘం ఆధ్వర్యంలో అతి త్వరలో సర్వే చెప్పాడుతామనీ అన్నారు. మున్నూరు కాపు గడప గడపకు సభసత్వం చేపడుతాం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పుట్ట కిషోర్ పటేల్, నియోజకవర్గం కోఆర్డినేటర్ పసునూరి శ్రీనివాస్ పటేల్, ఆర్వపల్లి మండల అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ పటేల్, తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ పటేల్, తుంగతుర్తి అధ్యక్షులు ఎల్ల బోయిన బిక్షం, నాయకులు మూర్గండ్ల సోమయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

**బిఆర్ఎస్ రాష్ట్ర నేత పాల్వాయి స్రవంతి**

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) :



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల యాదయ్య గౌడ్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పాల్వాయి స్రవంతి సోమవారం పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు లారీ బిక్షం, నాయకులు జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేశం, రాచకొండ గిరి, చిలువేరు వెంకులు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి

**నానో యూరియా ద్రవ రూపంలో ఉండే ఒక ఎరువు**

**నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ వెల్లడి**

నాంపల్లి, సెప్టెంబర్,15(ప్రజా జ్యోతి): నానో యూరియా అనేది ద్రవరూపంలో ఉండే ఒక ఎరువు, దీనిని పంటలకు నత్రజనిని అందించడానికి ఉపయోగిస్తారని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ




యూరియాతో పోలిస్తే ఇది అనేక ప్రయోజనాలను కలిగి ఉంటుందని, వీటిలో ముఖ్యమైనవి తక్కువ పరిమాణంలో వాడడం, పంటకు ఎక్కువ మేలు చేయడం, మరియు పర్యావరణానికి హాని కలిగించక పోవడం. నానో యూరియాను పంట ఆకులపై పిచికారీ చేస్తారు, ఇది సాంప్రదాయ యూరియా వలె నేలలో కరగదు. నానో యూరియా వాడకం ద్వారా, రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చు.

**నానో యూరియా యొక్క ఉపయోగాలు:**

తక్కువ పరిమాణం

నానో యూరియా, సాంప్రదాయ యూరియాతో పోలిస్తే చాలా తక్కువ పరిమాణంలో పంటకు అందుతుంది. ఒక సంచి యూరియాకు సమానమైన నత్రజనిని కేవలం ఒక లీటరు నానో యూరియాతో పొందవచ్చు.

**ఎక్కువ సామర్థ్యం:**

నానో యూరియా, సాంప్రదాయ యూరియా కంటే ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది మొక్కలకు త్వరగా అందుతుంది. మరియు వాటి పెరుగుదలకు బాగా ఉపయోగపడుతుంది.

**పర్యావరణ హితం:**

నానో యూరియా, నేలలో కలిసిపోకుండా, ఆకుల ద్వారా నేరుగా గ్రహించబడుతుంది. కాబట్టి ఇది నేల మరియు నీటిని కలుషితం చేసే ప్రమాదం తక్కువ.

**ఖర్చు తగ్గింపు:**

తక్కువ పరిమాణంలో వాడడం మరియు ఎక్కువ సామర్థ్యం కారణంగా, నానో యూరియా వాడకం ద్వారా ఎరువుల ఖర్చు తగ్గుతుంది.

**అధిక దిగుబడి:**

నానో యూరియా, పంటలకు తగినంత నత్రజనిని అందించి, దిగుబడిని



పెంచడానికి సహాయపడుతుంది. నానోయూరియాను ఉపయోగించడం వలన కలిగే లాభాలు రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుంది, పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది, భూమి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**నానో యూరియాను ఉపయోగించే విధానం:**

ఒక లీటరు నీటిలో 2–4 మి.లీ. నానో యూరియాను కలిపి, పంట పెరుగుదలలోని ముఖ్యమైన దశలలో ఆకులపై పిచికారీ చేయాలి. పిచికారీ చేసే ముందు, నానో యూరియాను బాగా కలపాలి. మెరుగైన ఫలితాల కోసం, తయారీ తేదీ నుండి ఒక సంవత్సరం లోపు నానో యూరియానుఉపయోగించాలి. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.

## పేదల కోసం పోరాడిన వ్యక్తి ఎల్లంకి శ్రీనివాస్

**వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు**

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి మాజీ ఎంపీపీ, సిపిఐ నాయకుడు ఎల్లంకి శ్రీనివాస్ అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో సోమవారం ఎల్లంకి శ్రీనివాస్ పదవ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరిరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేదల కోసం నిరంతరం పోరాటాలు చేశాడని అన్నారు. అల్లం దేవి చెరువు గ్రామంలో పేదల ఇండ్ల కోసం కొట్లాడి సాధించాడని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి కోసం జరిగిన పోరాటాలలో సిపిఐ నాయకులు కే లింగయ్య, గుండు



కిష్టయ్య లతో కలిసి ఎల్లంకి శ్రీనివాస్ ఎన్నో పోరాటాలను నిర్వహించాడని కొనియాడారు. ఎల్లంకి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని యాదగిరిరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, నాయకులు సురివి నరసింహ, గుండు నరసింహ, పొట్ట శంకరయ్య, మల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, బద్దుల పెంటయ్య, ఈద మల్లయ్య, గడ్డం యాదగిరి, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటిన జాగృతి కళాశాల విద్యార్థులు

**ముఖ్య అతిథిగా హాజరై అభినదించిన గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ**

భువనగిరి, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణం లోని, జాగృతి డిగ్రీ అండ్, పీజీ కళాశాల విద్యార్థులు, ఎం కామ్, బి బి ఏ, బికామ్ గ్రూపులలో 4 గోల్డ్ మెడల్స్





సాధించి సత్తా చాటారు. సోమవారం మహాత్మా గాంధీ, యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం, యూనివర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమానికి, ముఖ్య అతిధులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ, మరియు యూనివర్సిటీ ఛాన్సలర్ విష్ణు దేవ్ వర్మ ప్రొఫెసర్, బి ఎస్ మూర్తి, డైరెక్టర్ ఐఐటి హైదరాబాద్ హాజరయ్యారు. స్నాతకోత్సవంలో భాగంగా యూనివర్సిటీ టాపర్స్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం గోల్డ్ మెడల్స్ అందిస్తారు. ఇందుకుగాను భువనగిరి, పట్టణ జాగృతి కళాశాల కు చెందిన నలుగురు విద్యార్థినులు బి, హారిక ఎం కామ్ కే, భవాని, బి బి ఏ –సి ఏ,)ఎన్ రమ్యశ్రీ (బి బి ఏ పీ, యామిని (బి కామ్ –సి ఏ ) లు యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందు కున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి విద్య సంస్థల చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ మేనేజ్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు డా, బొజ్జ సూర్యనారాయణ రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## త్రిబుల్ ఆర్ బాధితుల రాస్తారోకో

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : త్రిబుల్ ఆర్ రోడ్డుకు తమ భూములు ఇవ్వలేమని సంస్థాన్ నారాయణపురం మండలం దేవి రెడ్డి గూడెం గ్రామవాసులు సోమవారం రాస్తారోకో చేశారు. సంస్థాన్ నారాయణపురం నుంచి



మునుగోడు వెళ్లే రహదారిపై రెండు గంటలు రాస్తారోకో చేశారు. తమ తాతలు తండ్రుల నుంచి వచ్చిన వారసత్వ భూములు, కొందరు కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న భూములను త్రిబుల్ ఆర్ రోడ్డు కోసం ప్రభుత్వం తీసుకోవడం దారుణం అన్నారు. బహిరంగ మార్కెట్లో కోట్ల రూపాయల విలువ ఉన్న భూములను ప్రభుత్వం ఇచ్చే అరకొర నష్టపరిహారంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వమిచ్చే పరిహారంతో ఎక్కడ కూడా ఎకరం భూమి కొనలేమని తెలిపారు. రైతులు రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకొని సంస్థాన్ నారాయణపురం పోలీస్ ఎస్ఐ జగన్ నాయకత్వంలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. రైతులకు నచ్చజెప్పి రాస్తారోకోని విరమింప చేశారు. ఈ రాస్తారోకోలో రైతు సంఘం నాయకులు దొంతగోని పెద్దులు, రాములు, నాగార్జున, అంజయ్య, వెంకటేశం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నసత్రం ఉపాధ్యక్షుడిగా భారత పురుషోత్తం

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి): ప్రముఖ శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని అఖిల భారత పద్మశాలి సత్రానికి



ఉపాధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రనికి చెందిన భారత పురుషోత్తం ఎన్నికయ్యారు. ఈయన గతంలో మాజీ మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్గా, మాజీ పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అఖిలభారత పద్మశాలీల అన్న సత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్, శ్రీశైల అన్నసత్ర అధ్యక్షుడు కర్నాటి శ్రీధర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

### రైతులు యూరియా
## కోసం ఆందోళన చెందవద్దు

కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి.కమ్మర్ పల్లి మండలం లో ని రైతులు యూరియ కోసం ఆందోళన చెంద వద్దని ఏఓ రమ్య శ్రీ అన్నారు. సోమవారం రోజున ఆమె



ప్రజా జ్యోతి విలేకరి తో ఫోన్లో మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఆందోళన చేయ వద్దన్నారు.వర్షాల వలన రావలసిన యూరియా రావడం లో రెండు రోజు లు ఆలస్యం జరిగింది అన్నారు. ఇప్పటి రావలసిన యూరియా రాలేదు అన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు లోను కావద్దు అన్నారు.వ్యాగానరు లో వచ్చే యూరియ వర్షల వలన రాలేదు అన్నారు.రైతులకీ సరిపోయాంత యూరియా సరఫరా చేస్తన్నాని ఆమె తెపిపారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ





సదాశివనగర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) సెప్టెంబర్14 హిందీ దినోత్సవం పురస్కరించుకొని మర్కల్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు యస్. సహేందర్ నాథ్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఎస్సీ వాడా విద్యార్థులకు భోజన ప్లేట్ల తో పాటు పల్లి చెక్కి పల్లి పట్టీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, నాగరాజు, రాజయ్య, శ్రీనివాస్, స్వర్ణలత, ఆస్మా, కార్తీక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నాగిరెడ్డిపేట్
## ఎంపీడీఓగా లలిత కుమారి



నాగిరెడ్డి పేట్,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి) నాగిరెడ్డి పేట్ ఎంపీడీఓగా లలిత కుమారి సోమవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన రఘు బదిలీ కావడంతో ఆయన స్థానంలోఎంపీవో ప్రభాకర్ చారికి ఇన్‌చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు అప్పగించారు ఇంచార్జి ఎంపీడీఓ ప్రభాకర్ చారీ నుంచి నూతన ఎంపీడీవో లలిత కుమారి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం నూతన ఎంపీడీవో లలిత కుమారి మండల పరిషత్ అధికారులు,సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ అరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

### తెలంగాణ విమోచన దినం
## అధికారికంగా నిర్వహించాలి



బాన్సువాడ టౌన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 15 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూ ఈరోజు భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు పోస్టల్లను కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చినప్పటికీ తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17 నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో విలీనం చేయడం జరిగింది ఎంతోమంది పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్రం వచ్చిందని గతంలో టిఆర్ఎస్ పార్టీ మేము అధికారంలోకి వచ్చినంక తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఇప్పుడున్న ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అని అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తుందని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవం అధికారి గంగా నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ రూరల్ మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్ పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ గుడుగుట్ల అనిల్ బిజెపి నాయకులు పాశం భాస్కర్ రెడ్డి ఉప్పల అశ్విన్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి చేసిన వికలాంగులు
### - ఇందల్వాయి మండల ఇంచార్జ్ కిష్టయ్య





ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 15 ఇందల్వాయి మండల కేంద్రంలోని, మండల వికలాంగుల సమస్యలపై మండల ఇన్చార్జ్ కిష్టయ్య ధర్నాలో పాల్గొని అంబేద్కర్ కు వినతి పత్రం అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని. ఇంచార్జ్ కిష్టయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వికలాంగులకు 6000 పెంచుతామని అలాగే వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు పెంచుతామని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి మరిచిపోతున్నారు ఏమో అని కిష్టయ్య గుర్తు చేశారు. 22 నెల్లు గడిచిన వికలాంగులను వితంతులను దృష్టిలో ఉంచుకోకపోవడం చాలా సిగ్గుచేటని కిష్టయ్య అన్నారు. పెరిగిన ధరలను చూసి వికలాంగులు ఏది కొందామన్నా ధరలు మండిపోతున్నాయని కిష్టయ్య అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ ఎలాంటి వారికి సరిపోవట్లేదని గుర్తు చేశారు పెన్షన్ వల్ల నెల రోజులు పాటు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు అంగవైకల్యం నిరసన స్థితి నిరాదరణ వలన ఇప్పటికే. ఎన్నో అవమానాలు ఆవేదనలు ఎదుర్కొంటున్న వికలాంగులు వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. గడిచిన ప్రభుత్వం పది సంవత్సరాలు కాలయాపన చేసి వికలాంగులను పట్టించుకోని పరిస్థితి. వికలాంగులకు పరిస్థితి కనీసం సరైన తిండి తినడానికి కూడా సరిపోవని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం ఉందా లేదా అని కిష్టయ్య గుర్తు చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్లు పెంచాలని వృద్ధాప్యం పింఛన్లు పెంచాలని. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ. నేతృత్వంలో చేయూత పెన్షన్ దారులను బృందం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు. లక్ష్మణ్ కుమార్ వంశీ కి వినతిపత్రం సమర్పించడం జరిగిందని మందకృష్ణ మాదిగ తెలియజేశారు. వికలాంగుల పెంచిన 6000 ఇవ్వాలని. వృద్ధాప్య పింఛని 4000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పూర్తిగా కండ నరాలు దెబ్బ తిన్న వారికి 15 వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు. చేయుట పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి (%ఎజూఎజూం%). మాదిగ రిజిస్ట్రేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ చిల్లలవారీగా మండలాల వారీగా తహసిల్దార్ కార్యాలయంలో ముట్టడి చేసి వారి యొక్క బాధలను వారి యొక్క సమస్యలను బాధ్యత ఎమ్మార్వోకు తెలియజేయడం అయినది ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ సంఘం కిష్టయ్య. %ఎ.న.జూ.ం% అబ్బవా చెన్నారెడ్డి బాలగంగాధర్ సాట్ల బుర్రన్న మహేందర్ ప్రశాంత్ బొడ్డు నరేష్ బూదన్న. వై వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపు కోసం తహసిల్దార్ కార్యాలయం ముట్టడి





నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 15 (ప్రజాజ్యోతి) పెన్షన్ల పెంపు కోసం తహసిల్దార్ కార్యాలయం ముట్టడి. నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్లు పెంపు కోసం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిరికొండ తహసిల్దార్ ఆర్ రవీందర్ రావుకు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, వితంతువులుక పెన్షన్లు పెంచాలని సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ అండ్ విహెచ్ పిఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించామని మండల అధ్యక్షుడు మొట్టల దీపక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోయిందని ఆయన అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం పది సంవత్సరాలు కాలయాపన చేసి వికలాంగులను పట్టించుకోని పరిస్థితి. తక్షణమే పెన్షన్ పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పర సంజీవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వికలాంగులకు 6000 పెంచుతామని అలాగే వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు పెడుతామని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి మరిచిపోతున్నారని ఆయన అన్నారు. 22 నెలలు గడిచిన వికలాంగులను వితంతువులను దృష్టిలో ఉంచుకోకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. పూర్తిగా కండ నరాలు దెబ్బతిన్న వారికి 15 వేల రూపాయలు పించన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మొట్టల దీపక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పెర సంజీవ్, మండల ఉపాధ్యక్షుడు కానాపురం సంపత్, కిట్టు, రాజేందర్, తాటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరపు చలపతి, వికలాంగులు బీడీ కార్మికులు ఒంటరి మహిళలు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులు కలిసి 30 మంది వరద బాధితులకు సహాయం







నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 15( ప్రజా జ్యోతి) ఉద్యోగస్తులు కలిసి 30 మంది వరద వరద బాధితులకు సహాయం. నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలం కొండూరు గ్రామంలో వరద బాధితులకు ఉద్యోగస్తులైన సిరికొండ గ్రామానికి చెందిన రావుట్ల బాలరాజ్ (బాంబు విస్పోటం) కానిస్టేబుల్, వెంకట్ చీమన్ పల్లి, గంగాధర్ రిటైర్డ్ ఆఫీసర్ సికేంద్రాపూర్, అరుణ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కొండూరు, సత్యనారాయణ ఎల్ఐసి డిపార్ట్మెంట్ కొండూరు, ఇంకా కొందరు ఉద్యోగస్తులు కలిసి కొందరికైన కొంతైనా వారికి చేయూతనిద్దామని, ఉద్దేశంతో సోమవారం కొండూరు గ్రామంలో బాధితులకు 50 వేల విలువగల నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం కానిస్టేబుల్ బాలరాజ్ మాట్లాడుతూ.. ఇటువంటి వరద ఎప్పుడు చూడలేమని ఇంత నష్టం ఎప్పుడు జరగలేదని అన్నారు. ఇటువంటి విపత్తులు ఆంధ్రాలో జరగడం చూశాం గానీ తెలంగాణలో నిజామాబాద్ జిల్లాలో సిరికొండ మండలంలో జరగడం ఇది మొదటిసారి చాలా బాధాకరమని అన్నారు. మేము అందించిన యొక్క చిన్న సహాయం ఎవరైనా సరే తమ వంతుగా వారికి అందించి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బర్దిపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు
### - ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బిజెపి బిఆర్ఎస్
### - నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 15( ప్రజాజ్యోతి) నిజాంబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం బర్దిపూర్ గ్రామనికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి నర్సయ్య బర్దిపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే పైడిపల్లి నర్సయ్య నుకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు పైడి నర్సయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై బిజెపి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా కలిసి చెప్పాలని సూచించారు. తరుణ్ కుమార్, యశ్వంత్, సంజీవ్ గౌడ్, అనంత్, సాయికుమార్, అభిలాష్,మహమ్మద్ అయాన్,మహమ్మద్ అఫ్రీన్ లు కాంగ్రెస్ పార్టీ చేరినారు. కార్యక్రమంలో డిచ్పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, మాజీ సర్పంచ్ ఈగ నారాయణ రెడ్డి,మాజీ ఎం పి టి సీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పాల్గొన్నారు.

## వేతనాలు వెంటనే విడుదల చేయాలని కంప్యూటర్ ఆపరేటర్ల డిమాండ్



రాజంపేట సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలోని సోమిరెడ్డి పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్, రెండు నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇటీవల జన్మభూమి రైలుకు ఎదురు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఉద్యోగులను తీవ్ర విషాదంలో ముంచేసింది. ఈ సందర్భంగా రాజంపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మాట్లాడుతూ ౹ ఆపరేటర్లకు రావలసిన వేతనాలు వెంటనే అమలుచేయాలని, రాబోయే బతుకమ్మ, దసరా పండుగల ముందు సకాలంలో వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆపరేటర్లు సోమిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరల జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల హామీ మేరకు ఫించన్లు పెంచాలి
### - ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్





నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచాలని కోరుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం ఎమ్మార్పీఎస్ నాగిరెడ్డిపేట్ ఆధ్వర్యంలో తహశీల్ధార్ శ్రీనివాస్ రావుకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వికలాంగులు, వృద్ధులు తహసిల్దార్ కార్యాలయానికి తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఆ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఇంతవరకు పింఛన్లు పెంచలేదని,వృద్ధులకు రూ.2వేల నుంచి 4 వేలు ఇస్తామని,వికలాంగులకు,దివ్యాంగులకు, వితంతువులకు రూ.3 వేల నుంచి రూ.6 వేల రూపాయలు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తొంట సాయిలు, నాయకులు వెంకయ్య,కర్రోల్ల పెంటయ్య, మాసాగల్ల రాములు,కూంటోల్ల శంకర్,వెంకన్న,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15. (ప్రజాజ్యోతి) సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 82 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుని కలిసిన బీబీపేట మండల నాయకులు

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 15 బిబిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ ఆలీని సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బిబిపేట మండలానికి యూరియాను కావలసినంత తెప్పించవలసిందిగా ఆయనకు విన్నవించారు. స్పందించిన షబ్బీర్ అలీ బిబిపేట విండో పరిధిలో ఉన్నటువంటి ఆయా గ్రామాలలో గల గోదాముల వద్దకు యూరియా వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. యూరియా కోసం రైతులు ఎలాంటి ర%శీ%దీ పెట్టుకోవద్దని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలా శ్రీనివాస్, బీబీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మాందాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి ఉన్నారు.



## పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా మధుసూదన్ రెడ్డి భాద్యతలు



కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 15: చిన్న గణపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్ గా చందాపురం మధుసూదన్ రెడ్డి సోమవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ల సహకారంతో పిఏసిఎస్ ను అభివృద్ధి పథంలో నడిచేందుకు కృషి చేస్తానని అన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రుణాలు అందించడంలో, వ్యవసాయానికి ఉపయోగించే ఎరువులను సకాలంలో అందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. అనంతరం నూతన చైర్మన్ ను డైరెక్టర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పి. రాజు గౌడ్, డైరెక్టర్లు మంద నాగయ్య, మల్లేశం, సోమ నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సునీతా రెడ్డి చొరవతోనే పవర్ బూస్టర్

– ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణుల కృతజ్ఞతలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 15 నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతోనే 50 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ కు చేరుకుందని దీంతో మూడు మండలాల రైతులకు మేలు జరుగుతుందని పవర్ ట్రాన్స్ఫార్మర్ తిరిగి రప్పించినందుకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కౌడిపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కౌడిపల్లి మండల కేంద్రంలో సోమవారం మాట్లాడుతూ... మండల కేంద్రంలో 50 యం వీ ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్( బూస్టర్)ను సదాశివపేటకు తరలించగా సునీత లక్ష్మారెడ్డి కౌడిపల్లిలో ధర్నా చేపట్టడంతో తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ లో బిగించడం జరుగుతున్నది దీనికి సహకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కౌడిపల్లి మండల పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ం ఈ కార్యక్రమంలో సి డి సి మాజీ చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి , అధ్యక్షుడు బీస పురుషోత్తం ,ఉపాధ్యక్షుడు సంగప్ప, యువజన అధ్యక్షులు మంగలపర్తి సందీప్ కుమార్ ,ఉపాధ్యక్షులు ఒబాలాషి మల్లికార్జున్ గౌడ్ , యావ నాయకులు పోల నవీన్ కుమార్ ,బచ్చుల నవీన్ కుమార్, పార్టీ వెల్మకన్నా ,దేవులపల్లి అధ్యక్షులు రవి సాగర్ యాదుల్, , మాజీ ఎంపిటిసి గొర్రె రవి తదితరులు పాల్గొన్నారు.ం

# పరిష్కారంలో జాప్యం చేయొద్దు

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ – 96 దరఖాస్తుల స్వీకరణ



మెదక్ (ప్రజాజ్యోతి) 15 సెప్టెంబర్ : సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 96 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ పార్టీకి 40 ఏళ్లు పూర్తి

విద్యార్థినీలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ





కొమురవెల్లి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): మండలంలోని అయినాపూర్ గ్రామంలో మహిళా కాంగ్రెస్ పార్టీ స్థాపనకు 40 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా సోమవారం రోజు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినీలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి నెలా సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు అవసరమైన వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రధాని మోడీ ఓట్ల దొంగతనంతో గద్దెనెక్కారని, రాబోయే ఎన్నికల్లో మహిళల ఓట్లతో మోడీకి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ంకార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి చెరుకు సుమలత, గొట్టే కవిత, దాసర కళావతి, జనరల్ సెక్రటరీ సందిటి లక్ష్మి, తోడంగలి రజిని, బ్లాక్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, అలాగే నాయకులు తాళ్లపల్లి వసంత, ఈగ లక్ష్మి, శ్రీరాముల రజిత, దండు బాలమణి, మల్లం లావణ్య, మల్లం అనిత, దండు శ్యామల, కర్రోల్ల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలలను

# నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




సిద్ధిపేట, సెప్టెంబర్ 15 , (ప్రజాజ్యోతి) : గురుకుల పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని సిద్దిపేట జిల్లా ఏబీవీపీ కన్వీనర్ ఆదిత్య విమర్శించారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇరవై ఒక నెలల వ్యవధిలో ఇప్పటికే రెండోసారి కళాశాలలు యాజమాన్యాలే బంద్ చేయడం దారుణమని అన్నారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలంటే ఖజానా ఖాళీగా ఉందని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని, విద్యార్థులు ఎన్నిసార్లు నిరసన చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ ఇరవై ఒక నెలల్లోనే డెబ్బై ఐదు మంది విద్యార్థులు మృతిచెందిన విషయం గమనించాలన్నారు.రాష్ట్రంలో ఎనబై ఐదు వందల కోట్ల రూపాయల పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగినా ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకుని పెండింగ్‌లో ఉన్న బకాయిలతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలు విడుదల చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమానికి రూపకల్పన చేస్తామని ఆదిత్య హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ భాను ప్రసాద్, జోనల్ ఇంచార్జ్ అనీష్, నగర ఉపాధ్యక్షులు లోకేష్, కార్యవర్గ సభ్యులు సాయి పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దివాస్

– అధికారిక భాషగా హిందీని గుర్తించడంలో ఎనలేని కృషి చేసిన బియోహార్ రాజేంద్ర సింహా
– ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శివరాజ్ – ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు







మెదక్ (ప్రజాజ్యోతి) హవేలీ ఘనపూర్ మండల పరిధిలో నీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో సోమవారం హిందీ దివాస్ ను ఘనంగా జరిపారు. ముఖ్య అతిథి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు గుడిసెన్ శివరాజు మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యతను వివరిస్తూ మరియు హిందీ దివస్ ను . ప్రతి ఏటా 14 సెప్టెంబర్ న దేశం లో ఘనంగా జరుపుకుంటుందని ఈరోజునే దేవనగిరి లిపి నుంచి తీసుకుని భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడం జరిగిందన్నారు. భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడంలో ఎనలేని కృషి చేసిన బియోహార్ రాజేంద్ర సింహ పుట్టిన రోజు కూడా సెప్టెంబర్ 14 న కావడం విశేషమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22 భాషల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడం జరిగిందన్నారు. హిందీ భాషను ఈ రోజున గౌరవించుకుంటున్నామన్నారు. మరియు దేశవ్యాప్తంగా పలు సంస్కృతులకు చెందిన పండగలను కూడా పాటిస్తారు. హిందీ సాహిత్యాన్ని ఒక వేడుకలా నిర్వహించాలని . సెప్టెంబర్ 14వ తేదీన రాజ్‌భాష కీర్తి పురస్కార్, రాజ్‌భాష గౌరవ్ పురస్కార్ అవార్డులను హిందీ భాష కోసం విశేష కృషిని చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు ప్రదానం చేస్తారు ఆయన విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు.తరువాత హిందీ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ హిందీ భాషను అధికారిక భాషగా గుర్తించడంలో చాలామంది కవులు రచయితలు చేసిన కృషి కొనియాడారు , వీరిలో బియోహార్ రాజేంద్ర సింహ, మైథిలి శరణ్, హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కాలేల్కర్, సేఠ్ గోవింద్ దాస్‌లాంటి ప్రముఖులు ఉన్నారు. అని హిందీ అనేది ఇండో–యూరోపియన్ భాషా కుటుంబానికి చెందినది. పర్షియన్ పదం హింద్ నుంచి హిందీ అనే పదం తీసుకోవడం జరిగింది. 11వ శతాబ్దంలో టర్కీ పాలకులు దేశంపై దండయాత్రకు వచ్చిన సమయంలో హిందీ అనే పదాన్ని వినియోగించారు. అని కృష్ణవేణి విద్యార్థులు ఉద్దేశించి హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు.తర్వాత జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ చేసిన నృత్యాలు పాటలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు కృష్ణవేణి మేడం , విమల మిగతా ఉపాధ్యాయ బృందం ఎల్ మల్లారెడ్డి, పంతంగి శ్రీనివాస్, ఎల్లం, రాజు, శశి కుమార్ , కొండల్ రెడ్డి, సందీప్ రెడ్డి, సంతోషి కుమారి, గంగమణి, సందీప్ కృష్ణ, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను అణగదొక్కే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి

– పత్రికా స్వేచ్ఛను హరిస్తే చూస్తూ ఊరుకోం
– జిన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐ, ఆర్ఐలకు వినతిపత్రాలు



పటాన్ చెరు/ప్రజాజ్యోతి గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అల్లి నగర్ సర్వే నెంబర్ 27 లో జరుగుతున్న భూ అక్రమాలపై పత్రికలలో కథనాలు రాస్తున్నందుకు స్థానిక పత్రిక విలేకరులకు లీగల్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ జిన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి కి జిన్నారం ఆర్ఐ జయప్రకాష్ నారాయణ కు వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు చేపట్టిన కూల్చివేతల వార్తలను స్థానిక దినపత్రికల రిపోర్టర్ లు వార్తలు రాయడంతో సంబంధిత అక్రమార్కులు లీగల్ నోటీసులు పంపి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛను హరించడం అని అన్నారు తక్షణమే స్థానిక తహశీల్దార్ గారు విచారణ చేసి భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు వడ్ల ఆనంద్,మహేష్ గౌడ్, వీరేశం గౌడ్, ప్రదీప్ ,శేఖర్ గౌడ్ ,ఆంజనేయులు, సురేష్ గౌడ్ ,కిషోర్ ,నాగేష్, సాయి ,సంతోష్ కుమార్, నాగభూషణం ,చంద్రశేఖర్, శ్రీశైలం,రామకృష్ణ చిట్కుల్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య చర్యలు పగడ్బందీగా చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి




సిద్ధిపేట, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి): జిల్లాలో గడిచిన రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యాధులు వ్యాపించకుండా అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ పగడ్బందీగా అమలు చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో కమిషనర్లు పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి స్వశక్తి అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళలు, బాలికలకు సాధారణ వైద్య సేవలతో పాటు ప్రత్యేక నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రమంలో చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్‌కు ఆదేశాలు ఇచ్చారు.గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహే సేవ 2025 కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు గ్రామాల్లో శ్రమదానం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, వ్యర్థాల తొలగింపు, పర్యావరణహిత పండుగల నిర్వహణకు ప్రజల సహకారంతో చర్యలు చేపట్టాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డీఆర్డీఓ జయదేవ్ ఆర్యలతో కలిసి స్వచ్ఛతాహే సేవ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 16న మంగళవారం రాష్ట్ర ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీఐ కమిషన్ సభ్యులు మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం 4 నుండి 6 గంటల వరకు ప్రత్యేక గదుల్లో ఆర్టీఐ పెండింగ్ కేసులపై విచారణ జరగనుందని తెలిపారు. సంబంధిత పీఐఓలు తప్పక హాజరుకావాలని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు అందజేత

– మనసున్న డాక్టర్ “ కళ్యాణ్ ”
– ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాజ్ సింగ్ హర్షం



దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి ) పేదల ప్రాణాలను కాపాడమే కాదు.. సమాజ సేవలో కూడా ముందున్నామని డాక్టర్ కళ్యాణ్ కుమార్ అన్నారు. సోమవారం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు విరాళంగా అందజేసిన డాక్టర్ కళ్యాణ్ కుమార్ , మనసున్న వైద్యుడిగా పేరు తెచ్చుకున్నాడు సిద్దిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కొమురవెల్లి కళ్యాణ్ కుమార్ మరోసారి తన సేవా భావాన్ని ప్రదర్శించారు. తెలంగాణ ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్న ఆయన, గతంలో తాను విధులు నిర్వహించిన దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు రూ.25 వేల విలువైన వైద్య పరికరాలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ కు ఆయన 10 స్టెతస్కోప్ , 5 గ్లూకోమీటర్లు, 5 బీపీ ఆపరేటర్లు, 10 థర్మామీటర్లు అందజేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.డాక్టర్ కొమురవెల్లి కళ్యాణ్ కుమార్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై వైద్యులు చూపుతున్న అనుబంధం, సమాజంలో మరింత ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ పండుగ

# ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

– కమిషనర్ అశ్రిత్ కుమార్



సిద్దిపేట, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అతిపెద్ద సాంస్కృతిక పండుగ అయిన బతుకమ్మ పండుగకు సంబంధించిన ఏర్పాట్లను కమిషనర్ అశ్రిత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో పాటు కౌన్సిల్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేక పండుగగా జరుపుకునే బతుకమ్మ తొమ్మిది రోజుల పాటు ఉత్సాహంగా జరుగుతుందని, బొడ్డెమ్మతో ప్రారంభమై ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ వరకు ప్రతిరోజుకీ ప్రత్యేకత వుంటుందని గుర్తు చేశారు. బతుకమ్మ నిమజ్జనం సమీపంలోని చెరువులలో జరగనున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలోని కోమటి చెరువు, నర్సాపురం చెరువు, ఎర్ర చెరువు, మచ్చవాణి కుంట, చింతల్ చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని సూచించారు. కోమటి చెరువు నెక్లెస్ రోడ్డు వద్ద ఉన్న నాలుగు ముఖరూపాలకు రంగులు వేస్తున్న పనులను పరిశీలించి, విద్యుత్ దీపాలు, బతుకమ్మ ఘాట్‌లకు రంగులు, పార్కింగ్ టైల్స్, చెరువుల తుంగ తొలగింపు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం అనంతరం మహిళల సంబరాలకు మరియు సందర్శకుల ఆహ్లాదానికి సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు, కౌన్సిల్ సభ్యులు వడ్లకొండ సాయి, బర్ల మల్లికార్జున్, ప్రజాప్రతినిధులు బందారం రాజు, ప్రేరణ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలు

- చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులయ్య



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులన్న మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేల, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4వేల,కండరాల బలహీనత గళ్ళ వారికి 15వేలు పెన్షన్ పెంచాలని. కాంగ్రెస్ ప్రభుత్వ వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి.పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం ఆగదు. చౌడాపూర్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మహా ధర్నా సోమవారం ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి,ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6 వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి,కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చౌడపూర్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులన్న మాదిగ చౌడాపూర్ మండలం అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్, మహేష్, లింగం, చంద్రమౌళి, మొలిగిద్ద ప్రసాద్, పరిగి భరత్ కుమార్ నర్సింలు,పెన్షన్ దారులు జంగయ్య, బాలయ్య, నర్సింలు, మహిళాలు, పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు,

## చల్లా నరసింహారెడ్డి జన్మదినం ఘనంగా నిర్వహించిన లేబర్ సెల్ నాయకుల

- ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయుఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 124ఆల్విన్ కాలనీ డివిజన్, హైదర్ నగర్ డివిజన్, మియాపూర్ డివిజన్, హఫీజ్ పేట్ డివిజన్,కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ లలో టిపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బర్త్ డే కేకులు కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాయకరాళ్ళు, కార్యకర్తలు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు నాయకురాళ్ళు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం అందరూ కలిసి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని చంద్ర గార్డెన్ నందు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, నాయకులు మధుయాష్కి గౌడ్, స్పోర్ట్స్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ శివసేన రెడ్డి,నియోజకవర్గం నాయకులు,టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,డీసీసీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ప్రజల ఆరోగ్యంపై సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి ప్రజల సంక్షేమానికి కొనసాగిస్తు తమ బాధ్యతగా,నేడు వైద్య అత్యవసర పరిస్థితులు మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ 9.54 (తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల)చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతతో,సంక్షోభ సమయంలో ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని.సమాజానికి సేవ చేయడానికి, కష్టాల్లో ఉన్న వారికి తక్షణ సహాయం అందించేందుకు మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కార్యక్రమం వైద్య అత్యవసర పరిస్థితులు,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు రూపొందించబడిందని, వీరు కష్టకాలంలో సమయానికి సహాయం అందుకునేలా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాల..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**నందిగామ, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి) :** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గ్రానైట్ మార్బుల్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ అయ్యప్ప స్వామి దేవా లయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి గిరీష్ నాయర్, ఆలయ కమిటీ సభ్యులు జిల్లెల బాల్రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు జిల్లెల వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, జనార్దన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, సుదర్శన్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కృష్ణ గౌడ్, లింగం గౌడ్, రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్స్ వెల్ పర్స్ సమస్యలను పరిష్కరించకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తాం





అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి

**యాలాల్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రులు ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి తెలిపారు సీఎం ఇల్లు ముట్టడి చేపట్టడంతో కొడంగల్ నుండి అంగన్వాడీ టీచర్స్ నాయకులను యాలాల పోలీస్ స్టేషన్కు తరలించారు ఈ సందర్భంగా యలల పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు దీనికి నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయడం జరిగిందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్ హెల్పర్స్ కు ఇచ్చిన ఎన్నికల్లో హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు లేని పక్షాన ఈనెల 25వ తేదీన అంగన్వాడీల సత్తా ఏమిటో హైదరాబాదులో సచివాలయం ముట్టడి చేపట్టి చూపిస్తామన్నారు ఈ కార్యక్రమంలో యాలాల మండల సిఐటియు నాయకులు బుగ్గప్ప మాట్లాడుతూ శాంతియుతంగా చేపట్టిన ఆందోళన పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు అదేవిధంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్ మల్కయ్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి కెవిపిఎస్ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్సమ్మ తాండూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు జెబి రాణి తదితరులు పాల్గొన్నారు.

# 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితాతో పోల్చాలి

- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి) :** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లో 2002 ఓటరు జాబితా ను 2025 ఓటరు జాబితా తో సరి చూసుకొని త్వరగా మ్యాపింగ్ ప్రక్రియ ను పూర్తి చేయాలనీ ఇఆర్వో లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రేని కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండ్ నెమత్ హాలీ తదితరులు పాల్గొన్నారు.

# దార్ల.శ్రీనివాసాచారిని వరించిన విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం

శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ దార్ల. శ్రీనివాసాచారిని విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం వరించింది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామంలో జన్మించిన ఆయన రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కు వచ్చి ఇక్కడే స్థిర పడ్డారు. రెండు దశాబ్దాల కాలంగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ సమాజంలో నెలకొన్న సమస్యలపై పలు వార్తా కథనాలు రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ప్రస్తుతం ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతటితో ఆగకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,సంయుక్త ఆధ్వర్యంలో పోలోజు రాజ్ కుమార్ నిర్వహణలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కేంద్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం -2025 పురస్కరించుకొని జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ వంగల శాంతి కృష్ణ ఆచార్య, చింతగట్టు దేవస్థాన పీఠాధిపతులు వీరధర్మరాజు స్వామి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం లింగమూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కౌలే జగన్నాథం, పొడి శెట్టి విష్ణువర్ధన్ ఆచార్యులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నిర్వాహకుల చేతుల మీదుగా దార్ల. శ్రీనివాసాచారి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారంతో పాటుగా మెమొంటో,ప్రశంసా పత్రం, మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దార్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ సృష్టికర్త విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.దీంతో తనపై బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.సరైన ప్రోత్సాహం కరువై వెలుగులోకి రాకుండా కనుమరుగవుతున్న కళాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడ తాయి అన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్నా అవినీతి అక్రమా లను తన కలం ద్వారా వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో అయోధ్య రామాలయంలో బాల రామునికి పాదుకలు రూపొందించిన హైదరాబాద్ బోయిన్ పల్లికి చెందిన జాతీయ శిల్పి పిట్టంపల్లి రామలింగ చార్యులు, చిలుమోజు చంద్రకళ, దార్ల ఉమా, దార్ల హర్షవర్ధన్ చారి, దార్ల అక్షిత తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచే వరకు పోరాటం

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ
- పింఛన్ల పెంపుపై సీఎం మాట నిలబెట్టుకోవాలి
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ



**చేవెళ్ల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచి ఇస్తామన్న హామీని నెరవేర్చే దాకా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ నేతత్వంలో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పింఛన్ 6 వేలు, చేయూత దారుల పింఛన్ 4 వేలకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేవెళ్ల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీ ఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెంచుతామన్న పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. తమకు ఓటేస్తే అధికారంలోకి రాగానే వికలాంగులకు పెన్షన్ 6 వేలు, ఇతరులకు 4 వేలు ఇస్తామని అధికారం చేపట్టి ఇరువై నెలలు గడుస్తున్న ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు.పింఛన్లను పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 11 న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే చేయూత పింఛన్దారుల వికలాంగుల పింఛన్దారుల మహాగర్జన కార్యక్రమం లక్షలాది మందితో నిర్వహిస్తున్నామని మహా గర్జన కార్యక్రమానికి ముందే పింఛన్ పెంపుపై సీఎం నిర్ణయం తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పింఛన్దారుల సత్తా ఏంటో చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు వెంకటేష్, దామరగిద్ద అధ్యక్షుడు చందు, గణపురం అధ్యక్షుడు ఈదుల పల్లి రాములు, ఎన్కేపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలి

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి




**యాలాల్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు పింఛను పెంచాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ పెంచి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న పింఛన్లు పెంచకపోవడం ఏంటని అన్నారు 2000 పెన్షన్లు 4000 వరకు పెంచాలన్నారు. 4000 నుండి 6000 పింఛను పెంచే వరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణకుమార్ మెట్లీ కృష్ణనర్సింలు వృద్ధులు వితంతువులు మహిళలు పాల్గొన్నారు.

## మందిర నిర్మాణంలో నేను భాగస్వామిని అవుతా

- రూ 50 వేల విరాళం అందజేసిన రామ భక్తుడు





**తాండూర్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం ఇందిరానగర్ నందు పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ రామ మందిరం నిర్మాణంలో నేను కూడా భాగస్వామిగా ఉంటానని గొట్టిగా యుగేందర్ అనే వ్యక్తి శ్రీ రామమందిరా నిర్మాణానికి తనవంతుగా రూ 50వేల రూపాయలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం మందిర నిర్మాణానికి విరాళం అందజేశానని తెలిపారు. గత కొన్ని నెలలుగా ఇందిరానగర్ లోని రామ మందిర పునర్నిర్మాణం జరుగుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కే.శేఖర్,సభ్యులు బోయ రాజు, యాదగిరి చారి,ఉపాధ్యక్షులు దోమ శ్రీనివాస్, కే వెంకటేష్, కోశాధికారి, అంజిల్ రెడ్డి, ఆనంద్ కుమార్ ప్రధాన కార్యదర్శిలు, మొగులప్ప, రాము చారి, ప్రవీణ్ కుమార్, హనుమయ్య,నర్సింలు, భద్రప్ప, కృష్ణ, గోపాల్, చందు,శ్రావణ్, అనిల్ కుమార్, తిరుపతి, యాదవ చారి, రమేష్, నాగప్ప,తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమా నికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డిఆర్ఓ మంగ్లీ లాల్, ఆర్‌డిఓ వాసు చంద్రలకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## త్రాగునీటిని అందించలేని స్థితిలో ఉన్న ప్రభుత్వం



**యాలాల్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** యాలాల్ మండల పరిధిలోని అనేక గ్రామాలలో త్రాగునీటిని కూడా అందించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వారం రోజులుగా మండలంలోని అనేక గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా విషయంలో అధికారులు ప్రభుత్వం తాండూర్ ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు గతంలో ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటిని సరఫరా చేసిన ఘనత కెసిఆర్ ప్రభు త్వంలో చేయడం జరిగిందన్నారు ప్రస్తుతం వారం రోజులైనా అనేక గ్రామా లకు తాగు నీటిని సరఫరా చేయడంలో ప్రభుత్వం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విఫలం కావడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడు తున్నారని అన్నారు త్వరలో ప్రజలందరికీ మిషన్ భగీరథ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు అధికారులకు కోరారు.

## పశు వైద్యశాల నిర్మాణానికి భూమిపూజ చేసినఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల, సెప్టెంబర్ 15,ప్రజాజ్యోతి
జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న పశు వైద్యశాల నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ



కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఏడి డా.నరేష్, డిప్యూటీ డైరెక్టర్ వేణు గోపాలచారి డా.హిమజ,సీనియర్ నాయకులు సదాశివ రావు,మాజీ ఏఎంసి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, బాలముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,చెరుకు జాన్,గడ్డం నారాయణ రెడ్డి,ఎంపీవో రవి బాబు,యంఈఓ గంగాధర్,ఏఈ రాజమల్లయ్య, మాజీ ఎంపిటిసి శంకర్,మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ మాజీ ఉప సర్పంచ్ రాజగోపాల్ రావు నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పెట్రోల్ డబ్బాలతో కలెక్టరేట్ ఆవరణలో గంగపుత్రుల నిరసన

జగిత్యాల,సెప్టెంబర్ 15,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం రోజున గంగపుత్రులు పెట్రోల్ చల్లుకుని ఆత్మహత్యా ప్రయత్నం



చేసుకున్నారు మెట్పల్లి మండలం కొనరావుపేట, కొండ్రికర్ల గ్రామానికి చెందిన గంగపుత్రులు మాట్లాడుతూ తమ ఊరికి సంబంధించిన చెరువులు తమకు చెందాలని, ముదిరాజులు తమ చెరువులపై ఆధిపత్యం చెలాయిస్తూ అన్యాయం చేస్తున్నారని గత కొన్ని నీళ్ల గా 43 ఎకరాలు గుర్తించిన చెరువు విస్తీర్ణాన్ని 2023 లో సొసైటీకి సమాచారం ఇవ్వకుండానే రీ సర్వే చేసి 92 ఎకరాలుగా ఉన్నట్లు తప్పుడు సమాచారాన్ని చూపించారు అని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు వారి వద్ద నుండి పెట్రోల్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు, న్యాయం జరిగే వరకు అక్కడి నుండి కదలబోమని వారు తెలిపారు.

## పురుగుల మందు తాగి హెూంగార్డు ఆత్మహత్య

చొప్పదండి, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి):



చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని కనకయ్య (46) ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కరీంనగర్ కమిషనరేట్ లోహెూంగార్డ్ గా పని చేస్తున్నాడని, ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. చికిత్స నిమిత్తం తరలించే లోపే మృతి చెందినట్లు వివరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీఎంస్ పోరాటం ఫలించింది

### బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్

కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)
భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు ఈ సమావేశానికి బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ తూనిక ఆకుపై జిఎస్టిని 18 నుంచి ఐదు శాతానికి కుదించడం హర్షణీయమని ఎట్టకేలకు బిఎంఎస్ పోరాటం ఫలించిందని అన్నారు కరీంనగర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతు బీడీ పరిశ్రమపై రాష్ట్రంలో 10 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో చేతివృత్తుల పరిశ్రమగా పరిగణించాలంటూ బిఎంఎస్ తరఫున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని సుదీర్ఘంగా ఉద్యమించమన్నారు రానున్న రోజుల్లో బీడీ ఉత్పత్తులపై కూడా జీఎస్టీని కుదించాలని డిమాండ్ చేశారు ప్రత్యామ్నాయంగా కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, మొగిలిపాలెం తిరుపతి, నక్క అరుణ్,ఆకుల తిరుపతి, దేవరనేని మహేందర్ రావు, నాగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# వివాహ బంధం యాభై దాటాకే నిజమైన ఆనందం!

గోల్లపల్లి,సెప్టెంబర్15, ప్రజా జ్యోతి
నేటి కాలంలో మనిషి జీవితం అనేది బాల్యం, యౌవనం, మధ్యవయస్సు, వృద్ధాప్యం అనే దశలతో ముందుకు సాగుతుంది. కానీ అందులో వివాహం అనే పవిత్ర బంధం మనిషి యాత్రను అర్థవంతం చేస్తుంది యాభై సంవత్సరాలు దాటిన తర్వాత దాంపత్య జీవితం ఎంత గొప్పదో మన సంస్కృతి ఎంత సుస్థిరమో అర్థమయ్యే ఒక చిన్న సంఘటన విమానాశ్రయంలో చోటుచేసుకున్నా అదిసమాజానికిబలమైనసందేశాన్ని ఇస్తుంది విమాన టికెట్ చెక్ఇన్ సమయంలో భర్తభార్యలకు పక్కపక్క సీట్లు రాలేదని సిబ్బంది క్షమాపణ చెప్పారు భర్త ఆనందంగా అదేంటి పక్కపక్క సీట్లు రాకపోవడం ఒక వరమేమో! ఇందుకు అదనంగా చెల్లించాలా? అని సరదాగా అన్నాడు సిబ్బంది వెంటనే లేదు సార్ మేడమ్ గారు ముందే ఈ ఏర్పాటుకు డబ్బులు చెల్లించారు అని సమాధానం చెప్పగానే అందరూ చిరునవ్వు చిందించారు ఈసరదాసంఘటనలో ఒక సత్యం దాగి ఉంది యాభై ఏళ్లు దాటిన తర్వాత భర్త భార్యలు ఒకరినొకరు అంతగా తెలుసుకొని చిన్న చిన్న వాదోపవాదాలకూ మౌన విరామాలకూ అలవాటు పడతారు కొన్నిసార్లు కొద్దిసేపు దూరంగా కూర్చోవడమే వారికే ఒక విశ్రాంతి లాంటిది అవుతుందికానీ ఈ సందర్భం ఆధునిక పాశ్చాత్య సంస్కృతికి మన సనాతన సంప్రదాయాలకు ఉన్న వ్యత్యాసాన్ని చూపిస్తుంది పాశ్చాత్య దేశాల్లో వివాహ బంధం యౌవనంలో ప్రారంభమై మధ్యవయసు దాటకముందే విడిపోతున్న సంఘటనలు ఎక్కువ డైవోర్స్ అనే పదం అక్కడ సాధారణమైపోయింది అయితే మన సనాతన ధర్మం వివాహాన్ని ఒక పవిత్ర యజ్ఞంగా ఒకరికొకరు జీవితాంతం అండగా నిలబడే బంధంగా చూసింది సప్తపదిలో ఇచ్చుకున్న మాటలు భర్త భార్య ఇరువురు చివరి ఊపిరి వరకు నిలబెట్టుకోవాలి అన్నదే మన సంస్కృతి బోధన కానీ
ఈ యుగంలో యవతరం ఎక్కువగా పాశ్చాత్య సంస్కృతి ఆకర్షణలో పడి దాంపత్య బంధాన్ని ఒక తాత్కాలిక ఒప్పందంలా భావిస్తోంది కానీ యాభై దాటాకే నిజమైన సత్యం గ్రహిస్తారు ఇద్దరూ కలిసి ఎదుర్కొన్న కష్టాలు పెంచుకున్న పిల్లలు పంచుకున్న కన్నీరు పంచుకున్న నవ్వులు ఇవే జీవిత సంపద అని ఇదే మన సనాతన బంధానికి అందం మన ధర్మం చెబుతోంది భర్త భార్యలు కలిసి చేసే పూజలలో వ్రతాలలో యజ్ఞాలలో పాల్గొనాలి ఒకరి కోసం మరొకరు త్యాగం చేయాలి పాశ్చాత్య సంస్కృతి వ్యక్తిగత



స్వేచ్ఛను ముందుకు నెడితే, మన సంస్కృతి ఒకరి కోసం మరొకరు అన్న త్యాగాన్ని గొప్పగా చూపింది అదే మన బలమైన సామాజిక నిర్మాణానికి మూలం నేటి యువతరానికి ఒక హెచ్చరిక అవసరం చాటింగ్లు సోషల్ మీడియా మాయలో మునిగిపోవడం వల్ల లేదా తాత్కాలిక ఆకర్షణలలో పడిపోవడం వల్ల జీవితాంతం నిలిచే బంధాన్ని విస్మరించకండి. పాశ్చాత్య సంస్కృతిని అనుకరించి తాత్కాలిక సంబంధాలు అనే దారిలో నడిస్తే యాభై ఏళ్లు దాటిన తర్వాత మీ పక్కన ఎవరూ ఉండకపోవచ్చు కానీ సనాతన విలువలను అనుసరించి భర్త భార్య ఒకరికొకరు ఆత్మీయతతో త్యాగభావంతో బంధాన్ని గౌరవిస్తే వయసు పెరిగే కొద్దీ ప్రేమ మరింత పరిపక్వమవుతుంది విమానంలో పక్కపక్క సీట్లు రాకపోవడం ఒక సరదా సంఘటన కానీ దానిలోని లోతైన సందేశం ఏమిటంటే దాంపత్యం అనేది కేవలం కలసి కూర్చోవడమే కాదు జీవితాంతం కలసి నడిచే ప్రయాణం ఆ ప్రయాణంలో కష్టాలు వచ్చినా చిన్న చిన్న విభేదాలు వచ్చినా ఒకరిపై ఒకరు పెట్టుకున్న నమ్మకం ఆప్యాయత, మమకారం మనల్ని గమ్యం దాకా తీసుకువెళ్తాయి.
అందుకేయువతరం గుర్తుంచు కోవలసిన సత్యంపాశ్చాత్య సంస్కృతిలోని కృత్రిమ ఆకర్షణల కంటే మన సనాతన ధర్మంలో నిక్షిప్తమైన కుటుంబ బంధాలే శాశ్వతమైనవి స్థిరమైనవి సత్యమైనవి జీవితం యాభై దాటాకే తెలుస్తుంది వివాహం అనేది భార్యతో గాని భర్తతో గాని దూరంగా కూర్చోమని విమాన సిబ్బంది చెప్పినపుడు అది శాపం కాదు, అనుగ్రహం అని!

# చిన్నప్పుడే నిద్ర లేవడం కష్టం పెద్దయ్యాక నిద్ర పట్టడం కష్టం

### ఆటలోనూ, బాధ్యతలోనూ నిద్ర మన జీవితానికి అద్దం

గొల్లపల్లి, సెప్టెంబర్ 15, 2025 (ప్రజా జ్యోతి):
జీవితం అనేది ఇలాగే ఉంటుంది చిన్నప్పుడు ఉదయం వెలుతురొస్తే లేవమంటారా? లేవము తల్లిదండ్రులే నిద్రలేపేవారు స్కూలు గంట మోగినా మనం మంచం వదిలి లేవడానికి ఇష్టపడేవారు కాదు ఎందుకంటే ఆ వయస్సులో మనకు ఎలాంటి బాధ్యతలు ఉండవు ఆటలే జీవితం, బొమ్మలే మన బంధువులు రాత్రివేళలు ఆలస్యంగా ఆడి అలసటతో మంచంలో పడిపోయి నిద్రపోయేవాళ్ళం మరుసటి రోజు ఉదయం లేవడం మాత్రం కష్టంగా అనిపించేది అదే చిన్ననాటి జీవితం అని తన జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ అనంతుల భూమయ్య మా ప్రతినిధితో మాట్లాడుతూ పెద్దయ్యాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది రాత్రి మంచంలో పడుకున్నా కళ్ళకు నిద్ర రావడం లేదు ఇంటి అద్దె పిల్లల చదువు అప్పుల వడ్డీ కడుపు నింపే పనులు అన్నీ మనసులో తిప్పుకుంటూనే ఉంటాయి చిన్నప్పుడు నిద్రలేవడం కష్టమైతే ఇప్పుడు నిద్రపోవడమే కష్టమైపోయింది ఇదే జీవన సత్యం అని భూమయ్య ప్రస్తుత పరిస్థితిని పోల్చి వివరించారు గుంటూరు, జగిత్యాల, మంథని వంటి ప్రాంతాలలో గడిపిన రోజులను స్మరించుకుంటూ పిల్లల నిద్రలో ఆనందం పెద్దల నిద్రలో ఆందోళన ఉంటుంది ఆటలలో నిద్ర మరిచిన మనంఇప్పుడు బాధ్యతలతో నిద్ర కోల్పోతున్నాం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుఇంకా ఆయన చెప్పిన మాటల్లో చిన్నప్పుడు బడిలో ఆడి అలసిపోయి మంచంలో పడిపోతాం ఇప్పుడు ఫోన్లు టెలివిజన్, కర్మాగారపు షిఫ్టులు ఇవన్నీ మన నిద్రకు శత్రువులయ్యాయి పగలు కష్టపడి రాత్రి మాత్రం నిద్ర కోల్పోతున్నాం ఆటలో ఆనందం, బాధ్యతలో జ్ఞానం రెండూ జీవితం రంగులే. కానీ వాటిని సమతుల్యం చేసుకోవడం చాల కష్టం అని ప్రస్తుత కాలాన్ని వివరించారు చివరగా భూమయ్య గత అనుభవాలను వివరిస్తూ జ్ఞాపకాలలోంచి వెలువడిన పాఠం చిన్నప్పుడు నిద్ర రాకపోవడం ఆటలోని ఉత్సాహం వల్ల పెద్దయ్యాక నిద్రలేమి బాధ్యతల వల్ల రెండూ జీవితానికి రెండు చక్రాల్లాంటివి వాటిని సమతుల్యం చేసుకోవడం నేర్చుకుంటే మన బతుకు సవ్యంగా ముందుకు సాగుతుంది రాత్రి మంచంలో పడుకునే ముందు ఫోన్ పక్కన పెట్టి కాసేపు మౌనంగా కూర్చుంటే, మళ్ళీ చిన్నప్పటిలాగే నిద్రలోనూ సుఖం లభిస్తుంది అని ఆయన తాత్వికంగా గుర్తు చేశారు
ఈ మాటలు విన్నవెంటనే ఆయన పాత జ్ఞాపకాలూ, నేటి వాస్తవాలూ మన కళ్ళ ముందే సజీవంగా కదిలినట్టుగా అనిపించాయి.


## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక పూజలు..

### విశ్వకర్మ భగవానుడి బ్రహ్మోత్సవాలకు హాజరు..

### బ్రహ్మంగారు గొప్ప కాలజ్ఞాని

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి)
కరీంనగర్ కమాన్ చౌరస్తాలో ఉన్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవానుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. అర్చకులు పూజలు నిర్వహించి ఈ సందర్భంగా రాజేంద్ర రావు ఆశీర్వచనాలు అందించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ ముత్తోజు రామ్ కుమార్, ధర్మకర్తలు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రాజేందర్ రావుకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మంగారు గొప్ప కాలజ్ఞాని అని పేర్కొన్నారు. ఆయన 17వ శతాబ్దంలో జన్మించారని చెప్పారు. బ్రహ్మంగారు భవిష్యత్తును ముందుగా చెప్పే దూర దృష్టి కలిగిన వ్యక్తిగా ప్రపంచంలోనే గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కరీంనగర్ లోని విశ్వబ్రాహ్మణులకు బ్రహ్మంగారి



ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు రాజేందర్ రావు పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రజలంతా బ్రహ్మంగారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు రాజేందర్ రావు తెలిపారు. బ్రహ్మంగారు బాల్యం నుంచే గొప్ప జ్ఞానం దైవిక శక్తులు ప్రదర్శించారని తెలిపారు. పట్టణాలు గ్రామాల్లో బ్రహ్మంగారి విగ్రహాలు నెలకొల్పుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని రాజేందర్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాచర్ల రజిత ప్రసాద్ గౌడ్, కోటగిరి భూమా గౌడ్, స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట జగన్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ ముత్తోజు రామ్ కిరణ్, ధర్మకర్తలు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షం కార్యక్రమాలు విజయవంతం చేయండి

### మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్

చొప్పదండి, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):
సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే సేవ పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కరీంనగర్ ఒకటో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.
బీజేపీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో సేవా పక్షం మండల కార్యశాల చొప్పదండిలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి ఊరిలో జాతీయ జెండా ఎగరవేయాలని, నరేంద్ర మోడీ బర్త్ డే సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. సెప్టెంబర్ 18వ తేదీన ఎంపీటీసీ పరిధిలో స్వచ్ఛభారత్ పేరుమీద కార్యక్రమాలునిర్వహించాలని, సెప్టెంబర్ 25 వ తేదీన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త అమ్మ పేరు మీద మొక్క నాటాలని సూచించారు. అక్టోబర్ రెండవ తేదీ మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించాలని, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కూడా నివాళులర్పించాలని చెప్పారు.
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్ల గట్టయ్య, తాజా మాజీ ఎంపిటిసి తోట కోటేష్, సేవ పక్షం మండల కన్వీనర్ తాటికొండ కుమార్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య , గోపు మల్లారెడ్డి , ఊకంటి నరసింహారెడ్డి, పెద్ది వీరేశం , ఎడ్ల సురేష్, బద్దెనపల్లి రాజేందర్, యముండ్ల రవి, జక్కుల శంకర్, జక్కుల అంజయ్య, దామెర మధుసూదన్ రెడ్డి, దయ్యాల శేఖర్ , కుక్కల అంజయ్య, కొమ్ము రమేష్ ,శ్రీకాంత్, బద్దెనపల్లి తిరుపతి, సాదుల రమేష్, తాళ్లపల్లి రవి, మండల సతీష్, మడ్డి పరుశురాములు, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార ఝూ

ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి( సెప్టెంబర్ 15)
ఈనెల 19 20 21 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్



ఎక్స్ పో హైదరాబాదులోని నర్సింగ్ హెూమ్ కన్వెన్షన్ లో జరిగిన ఎగ్జిబిషన్ వివరాల ఫోటోలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూఆవిష్కరించారు .ఎల్లారెడ్డిపేట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అజీముద్దీన్ సంయుక్తంగా మాట్లాడుతూ ఫోటో ట్రేడ్ ఎక్స్పో గ్రామీణ ప్రాంత జీవన శైలిపై ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ కు అవగాహన కొరకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీని ద్వారా సృజనాత్మకత ఫోటోలను వీడియోస్ ను ఆల్బమ్స్ తయారు చేయనీకి ఉపయోగపడుతుందని తెలిపారు వచ్చినై పుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కొత్తరకం కెమెరాలు టెక్నాలజీని టెక్నాలజీలో విభిన్న అంశాలను నేర్చుకోవడానికి ఈ ఎక్స్పోషన్ ఉపయోగపడుతుందని అన్నారు మిక్సింగ్ యూనిట్ ఆల్బమ్ డిజైనర్ ల్యాబ్ ప్రింటర్స్ వారికి కూడా సరికొత్త పరికరాల ద్వారా శిక్షణ ప్రదర్శన అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు గ్రామీణ పట్టణ ప్రాంత ఫోటో వీడియో గ్రాఫర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి మండల అధ్యక్షులఅజీముద్దీన్ ప్రధాన కార్యదర్శి పెందర్ల తిరుపతి యాదవ్, మహమ్మద్ షాదుల్, ఉపాధ్యక్షులుగా మారోజు కుబేర స్వామి, కూడా శేఖర్ రెడ్డి ,మారోజు నరసింహాచారి, బసపురం కృష్ణ, వేముల శ్రీధర్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే,

కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి)
భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని పంచాయతీరాజ్ కరీంనగర్ %ఙజుజు% ఈసరీ జనార్దన్, పంచాయతీ రాజ్ మెట్టుపల్లి %ఙజుజు% బండ రమణారెడ్డి, మానకొండూర్ %ఙజుజు% కర్నె రవి ప్రసాద్, పంచాయతీరాజ్ రిటైర్డ్




%ఙజుజు% బొమ్మరాతి వెంకన్న, మరియు ప్రముఖ ఇంజనీర్ కొల అన్నారెడ్డి, ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా బొమ్మకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బట్టు రాజేందర్, క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ మరియు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పురుమల్ల శ్రీనివాస్, చింతల కిషన్ పటేల్, కామిరెడ్డి నరసింహారెడ్డి, మాసినేని చక్రధర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్

## త్రివేణి విద్యార్థిని కావ్య

సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)

స్థానిక గుడిపాడు రోడ్ లోని త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని వై. కావ్య పుల్లారావు,శాంతి గార్ల కుమార్తె, కెమిస్ట్రీ లోని 118 మూలకాలను, వేమన పద్యాలను, ఆసియా



ఖండంలోని దేశాలు వాటి కరెన్సీలను అతి తక్కువ సమయంలో చెప్పడం ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సాధించడం ద్వారా విశిష్ట రికార్డు సాధించింది. తన ప్రతిభ, కృషి, పట్టు దలతో ఈ ఘనతను అందుకోవడం పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణమైంది .

ఈ సందర్భంగా త్రైవేణి పాఠశాల ప్రిన్సిపాల్ యమ్.సరిత మాట్లాడుతూ కావ్య సాధించిన ఈ ఘనతను అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో రికార్డులు నెలకొల్పాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము అన్నారు. ఈ విజయానికి సహాయపడిన కెమిస్ట్రీ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ ని అభినందించారు . కావ్య విజం పై త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాఎఎ గొల్లపూడి వీరేంద్ర చౌదరి , %జ=ూ% కాట్ర మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్. %వీ%. సరిత, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, కాంపస్ ఇంచార్జి వంశీ , అకడమిక్ ఇంచార్జి %ఖ%.పవన్ కుమార్ , ఉపాధ్యాయ బృందం పాల్గొని కావ్యని అభినందించారు

# నిజాం నవాబు, రజాకార్ల ను తరిమి కొట్టిన ఘనత కమ్యూనిస్టలది

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు.

నేలకొండపల్లి:సెప్టెంబర్.15( ప్రజా జ్యోతి )

తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం,రజాకార్ల ను తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీది అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం నేలకొండపల్లి సిపిఐ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రము లోని అమరజీవి కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడారు.... నిజాం నవాబు, రజాకార్ల ను,



జమీందార్లు లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీది అన్నారు.రావి నారాయణ రెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి,మగ్దూం మోహినోదన్ పిలుపు తో ప్రజాలంతా నిజాం కు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర నేటి తరం విద్యార్థులకు తెలియజేసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఆనాడు కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య ను పట్టిస్తే 10000 రూపాయల ను బహుమతి గా ఇస్తామని నిజాం ప్రభుత్వం ప్రకటించింది అని గుర్తు చేశారు. రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరాటం లో తన వంతు పాత్రను పోషించిన గొప్ప నాయకుడు కర్నాటి అని అన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం లో క్రియాశీలక పాత్ర ను పోషించిన ఘనత కర్నాటి కృష్ణయ్య ది అని తెలిపారు. అయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు,వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు,మండల కౌన్సిల్ సభ్యులు చావ గణపతి రావు, ఆలేటి మహేష్, తమ్మిశెట్టి మమత, కుంచం బిక్షం, బాలిన కృష్ణంరాజు, కాశబోయిన అయోధ్య, అబ్దుల్ సత్తార్, రావెల కృష్ణయ్య, వల్లాల కృష్ణ, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, అనంత పుల్లయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, చిలువేరు రేణుబాబు, కనకబండి కృష్ణయ్య, చెన్నబోయిన మల్లయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్‌దాస్ కాలనీలో దసరా మహోత్సవాలకు శ్రీకారం

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:

పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీ, గోల్డ్‌స్మిత్ కాలనీల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ముహూర్త పూజ, పాలకర్ర పాతడం వంటి సాంప్రదాయ ఆచారాలు ప్రత్యేక పూజల నడుమ



నిర్వహించగా, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 4 వరకు భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి భావనలకు ప్రతీకగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. దుర్గమ్మ ఆశీర్వాదం కోసం భక్తులు, కాలనీవాసులు కుటుంబ సమేతంగా హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర చెరిపివేస్తే చెరిగిపోయేది కాదు

**పేదలకు భూ పంపిణీ చేసి ఆత్మగౌరవాన్ని పెంచింది కమ్యూనిస్టులే**

**4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీర తెలంగాణ పోరాటం**

**సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావులి**

పెనుబల్లి, సెప్టెంబర్ 15, ( ప్రజా జ్యోతి )

స్థానిక పెనుబల్లి మండలం లో లంకపల్లి గ్రామం సుందరయ్య కాలనీలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా సిపిఎం పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించి జరిగిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ

వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ప్రపంచంలో ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు.నాడు తెలంగాణ ప్రాంతంలో దొరలు,జాగిర్దారులు, పటేల్ పట్వారిలు, నైజాం రజాకారు యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి జరిపిన మహోన్నత పోరాటమన్నారు ఈ పోరాటం దోపిడీ, పీడనలను,వెట్టి చాకిరిని నిర్మూలించడమే కాకుండా ప్రజలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు సుమారు 4000 మంది రక్త తర్పణతో లక్షలాధి ఎకరాల భూమిని పేద




ప్రజలకు పంచిపెట్టిందన్నారు నాడు విసునూరు రామచంద్రారెడ్డి,జన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి లాంటి దుర్మార్గులను తరిమికొట్టిన చరిత్ర సాయుధ రైతాంగ పోరాటమన్నారు.ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులు మాత్రమేనని పోరాట చరిత్రను గుర్తు చేశారు. కమ్యూనిస్టుల నాయకత్వాన 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు సాధించిపెట్టిందనారు ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు,భూ పంపిణీ ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని సాధించి పెట్టిందన్నారు,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని అందించిందన్నారు ఈ పోరాటం ద్వారా అనేకమంది కవులు కళాకారులు ముందుకు వచ్చారని బండి యాదగిరి,సుద్దాల హనుమంతు,సి నారాయణరెడ్డి,కాళోజి నారాయణరావు లాంటివారు అనేకమంది సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు.ఘనమైన చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింలు గొడవగా వక్రీకరణ చేయాలని భావిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదన్నారు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులవుతారని అన్నారు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడుతున్న సమయంలో బ్రిటిష్ వారివంతన చేరిన గాడ్సే సావర్కర్ల వారసులు బిజెపి ఆర్ఎస్ఎస్ సంగుపరివారశక్తులు అన్నారు.ప్రపంచ చరిత్రలో వీరోచిత స్థానం కలిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఎవరో చెరిపేస్తే చెరిగిపోయేది కాదని ఆ చరిత్రను ముందుకు తీసుకెల్లే అనేకమంది నాటి పోరాట వారసులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఉన్నారన్నారు ప్రజలు ఉన్నంతవరకు ఈ చరిత్ర ఉంటుందని ఈ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన నేటి తరానికి అందించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై వారి వారసులపై ఉందన్నారు.సాయుధ పోరాట చరిత్ర స్ఫూర్తితో నాడు జాగీర్దారులు,పటేల్,పట్వారిలకు, రజాకార్ మూకలకు వ్యతిరేకంగా పోరాడినట్లే నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాదంపై పోరాడాలని మత చిచ్చు రేపి తమ పబ్బము గడుపుకోవాలని చూస్తున్న మతోన్మాదముకల ను తరిమికొట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ శాఖ కార్యదర్శి పోతిని బుచ్చయ్య మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల బాబు గొల్లమండల సరసమా సక్కుబాయి సత్యనారాయణ వెంకటేశ్వరరావు ఫకీర్ సాహెబ్ కొర్రయ్య నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు.వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ,డిపిఓ,డి.ఎం.హెచ్.ఓ,వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం,కొండకొడిమ,ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వైరా మండలానికి



చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని,ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్,కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని,తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

- స్థానిక సమస్యలపై పట్టు సాధించి పోరాటాలు నిర్వహించాలి
- చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలవాలి
- సిపిఐ నేతలు కల్లూరి, రావులపల్లి
- సిపిఐ లో చేరిన 20 మంది యువకులు

భద్రాచలం టౌన్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:

యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పెద్ద ఎత్తున యువకులు సిపిఐలో చేరడం అభినందనీయమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. సోమవారం పార్టీ పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కల్లూరి, రావులపల్లి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో



యువత అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సిన తరుణం ఆసన్నమైందని. ప్రపంచ దేశాలు కూడా యువతను ప్రోత్సహిస్తూ రాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్నారని అన్నారు. నేడు ప్రపంచ దేశాలు కమ్యూనిస్టు పార్టీలను కోరుకుంటున్నాయని. దేశంలో రాష్ట్రంలో కమ్యూనిస్టులు అవసరం ఉందని పలువురు ఇప్పటికే అంటున్నారని చెప్పారు. ఇలాంటి తరుణంలో యువత పెద్ద ఎత్తున పార్టీలో శుభ పరిణామం అని, రాజకీయ విలువలు, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగాలని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ యువత అంటే నలుగురికి ఆదర్శంగా నిలవాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. పార్టీలో రుద్రబోయిన సూరిబాబు చిట్టిబాబు సాయిరాం గోపి నాగ శంకర్ సెల్వన్ రామ శంకర్ వెంకటేశ్వర్లు సాయి వేణు సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, మీసాల భాస్కరరావు, కరెడ్ల సురేష్ నాయుడు, కొండబాబు, మహేష్, రామారావు, సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు రావాలి-సొందే వీరయ్య

పాల్వంచ(రూరల్) సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):

పాల్వంచ మండలం కొమురం భీం కార్యాలయంలో సీనియర్ గోండ్వాన సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు,ఉద్యమ నాయకులు సొందే వీరయ్య ఆధ్వర్యంలో ఆదివాసి హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “అంతరించిపోతున్న ఆదివాసి హక్కులు,చట్టాలు,జీవోలు,సంస్కృతి, సంప్రదాయాలు,కోయ భాష పరిరక్షణకు ప్రతి ఆదివాసి నాయకుడు, చదువుకున్న యువత ముందుకు రావాలి.రాజకీయ పార్టీలకు అతీతంగా ఆదివాసి ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొని విజయాన్ని సాధించాలి.వలసవాదుల వల్ల కలుగుతున్న నష్టాలను ప్రతి ఆదివాసి గుండెల్లో వివరించాల్సిన అవసరం ఉంది” అని




పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ,గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర యువజన నాయకుడు అరేం ప్రశాంత్,మండల నాయకులు పద్దం నాగరాజు,పూనేం నాగేశ్వరావు,మాజీ ఎంపీపీ వర్స నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఆసరా పెన్షన్ పెంపు కోసం ధర్నా

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:

ఆసరా పెన్షన్ దారుల పెన్షన్ పెంపు కోసం మహాజన నేత మందకృష్ణ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలలో భాగంగా భద్రాచలంలో కూడా సోమవారం ధర్నా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, పెన్షన్ మొత్తాన్ని పెంచి వాగ్దానాలను నెరవేర్చాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. జీవన ప్రమాణాలు దెబ్బతింటున్న నేపథ్యంలో పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో ములకలపల్లి రవి, అలవాల రాజా పెరియార్, మేకల లత, అన్నెం సత్తిబాబు, ఊటుకూరి సాయిరాం వాల్మీకి, జను, వినీష్, వాణీ, సుహాసిని, రామకృషతో పాటు పెన్షన్ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలంలో హాస్టల్ వర్కర్ల సమ్మె ఉధృతం

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:

డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్ల జీతాలు తగ్గించే జీవో 64, జీవో 527 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో హాస్టల్ వర్కర్లు సోమవారం ఐటిడిఏ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె.బ్రహ్మాచారి, బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ వేతన బకాయిలు




చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, టైమ్ స్కేల్ అమలు చేయాలని/ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పోటీ కార్మికులను పెట్టి సమ్మెను విచ్ఛిన్నం చేస్తే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా వద్దకు వచ్చిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుసమస్యలను గిరిజన సంక్షేమ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి రెండు మూడు రోజుల్లో సమావేశం నిర్వహించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని జేఏసీ స్పష్టం చేసింది. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, కాంట్రాక్ట్ టీచర్స్ యూనియన్ నాయకులు, డివైఎఫ్ఐ, గిరిజన సంఘ నాయకులు సంఘీభావం తెలిపారు. వందలాది మంది కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు.

# భద్రాచలం టీం డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:

భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలో పనిచేస్తున్న 84 మంది టీం డ్రైవర్లు గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా డిపో మేనేజర్, రీజనల్ మేనేజర్ పట్టించుకోవడం లేదని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్




విమర్శించారు. సోమవారం బస్టాండ్‌లో జరుగుతున్న డ్రైవర్ల దీక్షను సందర్శించి వారికి సంఘీభావం తెలిపి, అనంతరం వారు మాట్లాడుతూ డ్రైవర్లు జీతాలు కోసం కాకుండా, అదనపు శ్రమ, ప్రయాణ దూరం, డబుల్ డ్రైవర్ల నియామకం వంటి న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారని తెలిపారు. ఇతర డిపోలలో 600 కి.మీ. పైగా ప్రయాణాలకు మూడు రోజుల మస్టర్ ఇస్తుండగా, భద్రాచలం డిపో మాత్రం 628 కి.మీ. ప్రయాణానికి రెండు రోజుల మస్టర్ మాత్రమే ఇస్తోందని, విజయనగరం రూట్లలో సింగిల్ డ్రైవర్ విధానం ప్రమాదకరమని విమర్శించారు. ఇప్పటికే ఎనిమిది మంది డ్రైవర్లు అనారోగ్యానికి గురయ్యారని, మిగతా డ్రైవర్లకు కూడా అదే పరిస్థితి తలెత్తకముందే సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉందని నాయకులు డిమాండ్ చేశారు. డ్రైవర్ల ఆరోగ్యం, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే ఇఫ్టూ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ ఏరియా అధ్యక్షుడు వైఎస్ రెడ్డి, బర్ల రామకృష్ణ, సత్యనారాయణ, కేశ రవి, దేగల శంకర్, టీం డ్రైవర్లు పాల్గొన్నారు.

## దార్ల.శ్రీనివాసాచారిని వరించిన విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం

అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)
సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ




విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ దార్ల. శ్రీనివాసాచారిని విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం వరించింది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామంలో జన్మించిన ఆయన రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కు వచ్చి ఇక్కడే స్థిర పడ్డారు. రెండు దశాబ్దాల కాలంగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ సమాజంలో నెలకొన్న సమస్యలపై పలు వార్తా కథనాలు రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ప్రస్తుతం ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతటితో ఆగకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,సంయుక్త ఆధ్వర్యంలో పోలోజు రాజ్ కుమార్ నిర్వహణలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కేంద్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం -2025 పురస్కరించుకొని జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ వంగల శాంతి కృష్ణ ఆచార్య, చింతగట్టు దేవస్థాన పీఠాధిపతులు వీరధర్మరాజు స్వామి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమా చార్యులు, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం లింగమూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కౌలే జగన్నాథం, పొడి శెట్టి విష్ణువర్ధన్ ఆచార్యులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నిర్వాహకుల చేతుల మీదుగా దార్ల. శ్రీనివాసాచారి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారంతో పాటుగా మెమొంటో,ప్రశంసా పత్రం, మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దార్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ సృష్టికర్త విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీంతో తనపై బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. సరైన ప్రోత్సాహం కరువై వెలుగులోకి రాకుండా కనుమరుగవుతున్న కళాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్నా అవినీతి అక్రమాలను తన కలం ద్వారా వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్య రామాలయంలో బాల రామునికి పాదుకలు రూపొందించిన హైదరాబాద్ బోయిన్ పల్లికి చెందిన జాతీయ శిల్పి పిట్టంపల్లి రామలింగ చార్యులు, చిలుమోజు చంద్రకళ, దార్ల ఉమా, దార్ల హర్షవర్ధన్ చారి, దార్ల అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించండి

మొదటిపేజీ తరువాయి..

తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు-లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు-ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు. ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు- అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు. దేశీయ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోయినా, దిగుమతుల ద్వారా తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తామని కేంద్ర కార్యదర్శి హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది.

### విద్యాసంస్థలు మేధో వికాసాన్ని, నైపుణ్యాలను తీర్చిదిద్దే

# దేవాలయాలు

మొదటిపేజీ తరువాయి..

ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ అమిత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగవ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. అనంతరం 22 మందికి పీహెచ్ డి అవార్డులను, 57 మందికి గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ విద్యారంగం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తున్నదని అన్నారు. చాలామంది మొదటి తరం అభ్యాసకులు, వారు సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అయినప్పటికీ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారికి ఎదగడానికి ఒక పోషణ, వేదికను నిరంతరం అందిస్తున్నదన్నారు. అడ్డంకులను అధిగమించి, బాధ్యతాయుతమైన, ఉత్పాదక మరియువిజయవంతమైన పౌరులుగా తమను తాము మార్చుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల హాజరును బలోపేతం చేయడం, హాస్టల్ మరియు క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం చూపుతున్న దృష్టి లోతైన ప్రశంసలకు అర్హమైనదని, గ్రామీణ యువతను ఉద్ధరించడంలో మరియు సమాజంలోఅర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ఒక దశాబ్దానికి పైగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని, విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని మరియు వారి మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు. న్యాక్ అక్రెడిటేషన్ గుర్తింపులు యునివర్సిటీకి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా సంస్థ పెరుగుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయని అన్నారు. దేశ పురోగతి దాని గొప్ప వనరు - దాని మానవ ప్రతిభ యొక్క స్థిరమైన ఉపయోగంపై ఆధారపడి ఉంటుందని పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణలు దీనికి కీలకమని అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సవాలుతో కూడిన సమయంలో, ముఖ్యంగా వ్యాక్సిన్ అభివృద్ధి మరియు ప్రపంచ ఆరోగ్య మద్దతులో భారతదేశం సాధించిన విజయాలు మన బలాన్ని ప్రదర్శించాయని, ప్రస్తుతం భారతదేశం బహుళ రంగాలలో రాణిస్తోందని, గ్రామీణ ప్రాంతాలతో సహా విశ్వవిద్యాలయాలు యువ మనస్సులను సృజనాత్మకత మరియు ఆవిష్కరణలతో పెంపొందిస్తాయి కాబట్టి ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయి వైపు క్రమంగా ముందుకు సాగుతోందని త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అభివృద్ధి సమాజంలోని ప్రతి వర్గానికి చేరినప్పుడే ఈ పెరుగుదల అర్థవంతంగా ఉంటుందని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వంటి విశ్వవిద్యాలయాలు సమ్మిళిత వృద్ధికి కీలకంగా మారుతుందని, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 2015లో 81వ స్థానంలో ఉండగా ఇటీవలి సంవత్సరాలలో 39వ స్థానానికి మెరుగుపడిందని గమనించడం సంతోషంగా ఉందని, ఈ పురోగతి పెరుగుతున్న ఇన్నోవేషన్



ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు విద్యార్థులను కొత్త సాంకేతికతలకు, ముఖ్యంగా పరిశ్రమలు, విద్య మరియు ఉపాధిని పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్న కృత్రిమ మేధస్సుకు సిద్ధం చేయాలని కోరారు. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్నారు."ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని సూచించారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం పరిశోధనలను ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ విభాగంలో చేయూతనివ్వాలని అన్నారు ప్రతి విద్యార్థి చదివే సబ్జెక్టులో డిగ్రీ తనకి ఇష్టమైన అంశంలో సైతం మరో డిగ్రీ సాధించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్య విద్యార్థులను ఉత్పాదకతవైపు అభివృద్ధి చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు నీకోసం మీరు పని చేయకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏ డి సి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరు కాగా, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కాన్వకేషన్ లో ఉన్నత విద్యాశాఖ



కమిషనర్ ఐఏఎస్ దేవసేన, మహాత్మా గాంధీ యూనివర్సిటీ తొలి వీసి ప్రొఫెసర్ గంగాధర్, పూర్వ రిజిస్ట్రర్లు ప్రొఫెసర్ నరేందర్ రెడ్డి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ తోపాటు ఎం జి యు రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి అసిస్టెంట్ పరీక్షల నియంత్రణ అధికారి లక్ష్మీప్రభ సంధ్యారాణి, ప్రవళిక, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఆకుల రవి , ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ మిర్యాల రమేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి మద్దిలేటి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి ధర్మానాయక్, యూనివర్సిటీ వివిధ విభాగాల డీన్స్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి ప్రొఫెసర్ రేఖ, యూనివర్సిటీ వివిధ విభాగాల అధికారులు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్, యూనివర్సిటీ అనుబంధ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్, కాన్వకేషన్ బంగారు పథకాల దాతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపాలనాధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి**

**కలెక్టరేట్ నందు గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ ఆర్డర్ లు అందజేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్,నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు సోమవారం పోస్టింగ్ ఆర్డర్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. జిల్లాలో 299 క్లస్టర్ లకు గాను 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టింగు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్



తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు, పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని,నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. సోమవారం నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి,కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, నూతన గ్రామ పరిపాలన అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి రమణా రెడ్డి ఎన్నిక

**ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా**

**ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి**

బోనకల్,సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి):
జిల్లా ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా బజ్జూరి రమణా రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు అంతా కలిసి రమణారెడ్డిని జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు, నియామక పత్రాన్ని రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు,ఎంప్లాయిస్ జెఎసి సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా రమణారెడ్డి అందుకున్నారు,జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రమణారెడ్డి బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ఇరిగేషన్ సబ్ డివిజన్ లో గత 15 సంవత్సరాలుగా తన యొక్క విధులు నిర్వర్తిస్తున్నారు,ప్రతి కాలవపై ప్రతి ఆయకట్టు వివరాలు క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి రమణా రెడ్డి,మండల రైతులతో మంచి సంబంధాలు కలిగి ఉండి అందరి తలలో నాలుకలా ఉంటూ ఒక్క ఎకరా కూడా ఎండకుండా ఎవరి పొలం ఎక్కడ ఉందో ఆ పొలం ఎవరిదో అంత నైపుణ్యం గల వ్యక్తి రమణ రెడ్డి,ఎలాంటి సమస్యలు వచ్చిన స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరింప చేయడం అతని ప్రత్యేకత,అటు రైతులతోనే కాకుండా ఇటు రాజకీయ నాయకులతో పాతతరం,కొత్తతరం





అని తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీల మండల పెద్ద నాయకుల నుండి చిన్న నాయకుల వరకు అందరితో మంచి సంబంధం బాంధవ్యాలు కలిగి ఉన్న వ్యక్తి రమణా రెడ్డి,రబి సీజన్లో రైతులు నీటి కొరత సమయాల్లో వారు ధర్నాలకు పూనుకునే సమయంలో కూడా తన చాకచక్యంతో వారితో మాట్లాడి పెద్ద పెద్ద ధర్నాలు సైతం నిలువరింపజేసి వారి ఆయకట్టుకి తన అనుభవంతో నీటిని వెంటనే పంపించి ఉన్నత స్థాయి అధికారులకు సైతం సాధ్యం కానీ విషయాలను తేలిగ్గా పరిష్కరిస్తూ ఆయకట్టుకి నీరు అందేలా కృషీ చేసి ధర్నాలు లేకుండా చేస్తూ,నీటి పారుదల రంగంలోకి అంతటి అనుభవం ఉన్న వ్యక్తి రమణ రెడ్డి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి కాదేమో అలాగే తనని నమ్మిన ఉద్యోగస్తుల సమస్యల పట్ల తనదైన పాత్రలో చురుకుగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నందున ఆయన్ని రెండవ సారి జిల్లా ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు,ఇరిగేషన్ సబ్ డివిజన్లో పనిచేస్తున్న డిఈఈ తమ్మవరపు వెంకటేశ్వర్లు,ఏఈఈ లు సామ్రాజ్,ఏడుకొండలు,మండల రాజకీయ పార్టీల నాయకులు,ఆఫీస్ సిబ్బంది లస్కర్లు ఆయనకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,గుంటుపల్లి శ్రీనివాసరావు,కొణిదల శ్రీనివాసరావు,టీఎన్జీవో ఎలక్షన్ ఆఫీసర్ బెజ్జంకి ప్రభాకరాచారి,ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమీర్‌పేట, టోలీచౌక్ పాస్‌పోర్టు కేంద్రాల మార్పు

మొదటిపేజీ తరువాయి..

పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు ప్రస్తుతం ఉన్న చోటి నుంచి వేరే చోట్లకు మార్చబడుతున్నాయి. అమీర్ పేట్, టోలీచౌకీ ప్రాంతంలోని పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు కొత్త ప్రదేశాలకు మారాయి. సెప్టెంబర్ 16 నుంచి అమీర్ పేట్ ఆదిత్య ట్రేడ్ సెంటర్ లోని పాస్ పోర్ట్ కేంద్రం ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ వద్దకు మార్చబడింది. ఇదే సమయంలో టోలీచౌకీ షేక్ పేట్ నాలా ఆనంద్ సిలికాన్ చిప్ వద్ద ఉన్న పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని రాయదుర్గం ప్రాంతంలోని పాత ముంబై రోడ్ సిరి బిల్డింగ్ లోకి మార్చబడింది. మంగళవారం నుంచి కొత్తగా మార్చబడిన ప్రాంతాల నుంచి ఇవి సేవలను అందిస్తాయని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

## కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

మొదటిపేజీ తరువాయి..

వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ నుంచి 2008లో నిర్వహించిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత 2009లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967